కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 07, జులై 2026 16 పేజీలు



పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి

జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

జిల్లా పోలీసులకు రెయిన్ కోట్స్ పంపిణీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సిబ్బందికి మంజూరైన రెయిన్ కోట్స్ సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

2వ పేజీలో...



ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్లపల్లి,ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవి,ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని టీజీ టీడబ్ల్యూ యూ ఆర్జేసీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్‌లో బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు సిద్ధం చేసిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో జిల్లా కలెక్టర్ కూర్చొని మాట్లాడారు.మెనూప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం కోడిగుడ్లు,పాలు, ఇతర పదార్థాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ చూపి,తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థానాలకు ఎదగాలని పేర్కొన్నారు.



చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ అధికారులతో భేటీ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలతో చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం వృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రపంచ బ్యాంక్ బృందం, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు చైర్మన్ కమిటీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలిశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో మత్స్యకారుల ఆర్థిక వృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. దీంతో చేపల ఉత్పత్తి పెరుగుతుందని మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు.క్షేత్రస్థాయిలో పరిశీలించి బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని బృందం సందర్శించింది. ఉత్పత్తి వివరాలు, ఆదాయం, నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వరల్డ్ బ్యాంక్ బృందం కమిటీ సభ్యులు జూలియన్ మిలియన్, అనుజా శుక్లా, ఆర్పీ సిలార్డ్, ఇంతిసార్ ఎ. సిద్దిఖీ, దీపా సుమన్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



16వ పేజీలో...

నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఈనెల 13న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం" కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత పకడ్బందీగా



16వ పేజీలో...

రేపటిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి

రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ధన్వాడలో ఘనంగా విగ్రహ

ప్రతిష్ఠాపన మహోత్సవం

కాటారం, జూలై 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తిపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో ఆయన అమ్మవారి ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ... దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, అవి సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపే కేంద్రాలు అని అన్నారు. ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం మరియు మానవతా విలువలను పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ధన్వాడ గ్రామ ప్రజలు ఐక్యంగా ఉండి, దేవాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. రైతులు సమృద్ధిగా పంటలు పండించి, ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని యువతకు మెరుగైన ఉపాధి, విద్యా అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో భాగంగా, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన చేతుల మీదుగా గ్రామంలోని ఆడపడుచులకు చీరలను పంపిణీ చేశారు. మంత్రిని తమ గ్రామంలో చూసేందుకు, ఆయన ఆశీర్వాదాలు పొందేందుకు స్థానిక భక్తులు, మహిళలు తరలివచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

జయశంకర్ భూపాలపల్లి

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రజాదివాస్‌లో బాధితుల నుంచి

16 ఫిర్యాదుల స్వీకరణ

పైరవీలు లేకుండా నిర్భయంగా

పోలీస్ సేవలను

వినియోగించుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 ఫిర్యాదులు నమోదయ్యాయి. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ సంకీర్త్ వెంటనే స్పందించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లతో ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడారు. ఫిర్యాదులపై తక్షణమే చట్టప్రకారం విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి పైరవీలు చేయాల్సిన అవసరం లేదని, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ స్టేషన్లను ఆశ్రయించాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించడమే మా ప్రథమ కర్తవ్యం అని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని ఎస్పీ తెలిపారు. క్షేత్రస్థాయి అధికారుల సహకారంతో ఈ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలపై స్పందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

బాలలు సమాజ సంపద.. బడిలోనే ఉండాలి...

జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్

పకడ్బందీగా అమలు చేయాలి

అన్ని శాఖల సమన్వయంతో బాల కార్మిక

వ్యవస్థ నిర్మూలనకు కృషి

సమన్వయ సమావేశంలో

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



బాలలు సమాజ సంపదని, వారు పనులలో కాకుండా బడిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-12 జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి బాలల హక్కులను పరిరక్షించాలని ఆదేశించారు. తప్పిపోయిన అనాథలు, నిరాశ్రయులు, భిక్షాటన చేస్తున్నవారు, ప్రమాదకర స్థితిలో ఉన్న పిల్లలను గుర్తించి రక్షించాలన్నారు. ఇది కేవలం పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల పని మాత్రమే కాదని, రెవెన్యూ, కార్మిక, విద్యా, వైద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. రక్షించిన ప్రతి చిన్నారికి చట్టపరమైన రక్షణతో పాటు విద్య, పునరావాసం, కుటుంబ పునరేకీకరణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామం, వార్డు, మండలంలో బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పిల్లల సమస్యలపై ఎవరైనా 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందిస్తే తక్షణమే స్పందించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్‌ఓ వసంత కుమారి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డీఎంహెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్, డీఈవో రాజేందర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, ముస్కాన్ బృందాల సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి

మొదటి పేజీ తరువాయి..

అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూవర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ,పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రెయిన్ కోట్స్ అందించడం జరిగిందన్నారు. విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలో మరణించిన

కాంగ్రెస్ నాయకుడు విష్ణు కుటుంబానికి ఆర్థిక సాయం

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పది వేల

రూపాయలు అందజేసిన సర్పంచ్ మోహన్ రెడ్డి

మహాదేవపూర్, జూలై 6, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో దుర్మరణం పాలైన చకినారపు విష్ణు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాళేశ్వరంలోని విష్ణు నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విష్ణు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతున్న తరుణంలో విధి వక్రీకరించి విష్ణును దూరం చేయడం అత్యంత బాధాకరమన్నారు. అధైర్యపడవద్దని, కాంగ్రెస్ పార్టీ పక్షాన విష్ణు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, మాజీ ఎంపీపీ బండెల సత్తెమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ జానీ, గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, యూత్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, ముస్తఫా తదితరులు పాల్గొని విష్ణు కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

వార్డు సభ్యులకు పంచాయతీ

పాలనపై అవగాహన

మరిపెడ,జూలై 6,ప్రభాతవార్త:

మండలంలోని గిరిపురం గ్రామపంచాయతీ పరిధి రైతువేదికలో గ్రామపంచాయతీ నూతన వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీవో సొంలాల్ హాజరై శిక్షణ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. పంచాయతీరాజ్ చట్టాలు, గ్రామపరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, పాదర్శక పాలన తదితర అంశాలపై నూతన వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. సర్పంచ్ నీలాసైదులు, ట్రైనర్లు రామోజీ,సుమన్, వెంకన్న, దేవయ్య, పంచాయతీ కార్యదర్శులు విజిత, మమతశ్రీ, అశోక్, ఉమేష్, ఆపరేటర్ ఉమేష్‌తో పాటు ఆయా గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి

జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి అని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలన్నారు. శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఏ లక్ష్మి తమ గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్ట్ తమకు ఇప్పించాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన మహంకాళి వీరమ్మ, గొట్టె లింగమ్మ సర్వేనెంబర్ 294 నందు ప్రభుత్వం తరఫున ఉమ్మడిగా బోర్వెల్ ఏర్పాటు చేయడం గురించి దరఖాస్తు చేసుకోగా ఈడీఎస్సీ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మంథని పట్టణం రాఘవ ఊర్ల నగర్ కు చెందిన భమనపల్లి సురేందర్ తన కుమార్తెకు ఏదైనా బీసి గురుకుల పాఠశాలలో 8 వ తరగతి నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా గురుకుల పాఠశాల సొసైటీ అధికారుల కొరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బీ ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, కలెక్టరేట్ డీ విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్ పాల్గొన్నారు.

పట్టాలు ఉన్నా భూమి స్వాధీనం కాలేదు..

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పేదలకు భూ పంపిణీ చేసి పట్టాలు ఇచ్చినప్పటికీ, నేటి వరకు భూములు స్వాధీనం చేయలేదని కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి ఆధ్వర్యంలో బాధితులు డీఆర్వో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల స్వామి మాట్లాడుతూ వెన్నంపల్లి గ్రామంలోని



సర్వే నంబర్ 416 లో పలువురు పేదలకు అప్పటి ప్రభుత్వం భూ పంపిణీ చేసి పట్టాలు ఇచ్చిందన్నారు. అయితే ఈ సర్వే నంబర్‌లో 60 నుంచి 70 మంది రైతుల పేర్లపై పట్టా పాస్‌బుక్కులు ఉన్నప్పటికీ, వారికి ఇప్పటివరకు భూమి స్వాధీనం కాలేదని తెలిపారు. సాగు చేసుకునే అవకాశం లేక రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందడం లేదని పేర్కొన్నారు. సంబంధిత భూమిని వెంటనే సర్వే నిర్వహించి, పట్టా కలిగిన అసలు లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్ అంతరాయాలకు తావులేకుండా చర్యలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు, సరఫరా అంతరాయాలు జరగకుండా ఎన్పీడీసీఎల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సోమవారం తన కార్యాలయంలో టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు.గోదావరిఖని ఏడీఈగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గుండు శ్రీనివాస్‌ను మేయర్ అభినందించారు. అనంతరం నగరంలో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సంబంధిత సమస్యలపై అధికారులతో చర్చించారు. రోడ్ల విస్తరణకు అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను ఆలస్యం చేయకుండా తరలించాలని ఆదేశించారు. ప్రధాన చౌరస్తా నుంచి న్యూ అశోక థియేటర్ వరకు విద్యుత్ స్తంభాల మార్పిడికి అవసరమైన డిమాండ్ నోట్‌ను వెంటనే సమర్పించాలని సూచించారు.ఇళ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించే పనులకు నగర పాలక సంస్థ ఇప్పటికే చెల్లించిన రూ.17.61 లక్షలకు సంబంధించిన వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని త్వరగా అందజేయాలని కోరారు. శాలపల్లి రోడ్డులో సోలార్ ప్లాంట్ సమీపంలో చెట్ల కొమ్మల కారణంగా విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోతోందని అధికారులు వివరించగా, మేయర్ వెంటనే ఎన్‌టీపీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొమ్మలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వర్షాల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించేలా 24 గంటల పాటు సిబ్బంది సిద్ధంగా ఉండాలని, ప్రతి డివిజన్‌లో కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు.సమీక్ష అనంతరం మేయర్ నగరంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. నాలుగో డివిజన్ ఉదయ్‌నగర్, పవర్ హౌస్ కాలనీల్లో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులు, గోదావరిఖని బస్‌స్టాండ్‌లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, సప్తగిరి కాలనీలోని జ్యోతిబా బీసీ సంక్షేమ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పెద్ద కాలువ, రహదారి నిర్మాణాలు, విద్యుత్ స్తంభాల తరలింపు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో ఎన్పీడీసీఎల్ అధికారులు వంశీ, జమీల్, నారాయణ, నగర పాలక సంస్థ ఏఈ మీర్, టీపీఎస్ నవీన్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఈ దారిని పట్టించుకోరా



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండలం లోని గంగారం గ్రామ శివారులోని హుస్సే న్మియా వాగులోకి వెళ్లే రహదారి ఇటీవలి వర్షాలకు కోతకు గురైంది. దీంతో వాగు అవతలికి వెళ్లడానికి ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, రైతులు, కూలీలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోజురోజుకు మరింత కోతకు గురవుతోంది. ఈ రహదారి వెంట ప్రతి రోజు రైతులు వాగు అవతలికి వందల సంఖ్యలో వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. ఏటా వర్షాకాలం ఇదే పరిస్థితి నెలకొం టోంది. సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని త్వరితగతిన శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.





ఘనంగా డా..శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం 272 వ బూత్ లో బూత్ అధ్యక్షులు పెసరు రాజు అధ్యక్షతన జనసంగ్ వ్యవస్థాపకులు డా..శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ పార్టీ నాయకులు



ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కంకణాల జ్యోతిభస్, వార్డు సభ్యులు తీగల అశోక్ మాట్లాడుతూ స్వాతంత్రం ప్రారంభ దశలోనే మంత్రిగా పని చేసిన ముఖర్జీ కాంగ్రేస్ పార్టీ యొక్క ద్వంద విధానలు నచ్చక పార్టీకి మంత్రి పదవికి రాజీనామా చేసి అఖండ భారతం కోసం కృషి చేసిన మహనీయుడు శ్యామ ప్రసాద్ జాతీయవాద సిద్ధాంతలా కోసం పార్టీ బలోపేత్తానికి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు శ్యామప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంకెండ్ల నర్సయ్య,వోడ్నాలా శేఖర్,అల్లాడి శేఖర్,గూడూరి నరేష్,సురేష్,గుండు సతీష్,జక్కని ఉమేష్,బత్తిని రామస్వామి,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో ఉన్నత తరగతులు సీజ్...

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ అనుమతి లేకుండా 8వ, 9వ, 10వ తరగతులను నిర్వహిస్తున్న సుల్తానాబాద్‌లోని శ్రీ చైతన్య యూపీఎస్ పాఠశాలపై విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఆయా తరగతి గదులను మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య సీజ్ చేశారు. విద్యాశాఖ వివరాల



ప్రకారం, శ్రీ చైతన్య యూపీఎస్‌కు నర్సరీ నుంచి 7వ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ అనుమతి ఉంది. అయితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎలాంటి అనుమతి లేకుండానే 8వ, 9వ, 10వ తరగతులను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. దీంతో విద్యాశాఖ నిబంధనల ఉల్లంఘనగా భావించి సంబంధిత తరగతి గదులను సీజ్ చేసినట్లు ఎంఈవో తెలిపారు.మండలంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. సంబంధిత పాఠశాల యాజమాన్యం అనుమతి లేని తరగతులను వెంటనే నిలిపివేసి, ఉన్నతాధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే నిర్వహించాలని ఆదేశించారు.లేనిపక్షంలో అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంబంధిత పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య హెచ్చరించారు.

రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పంట పొలాలు సాగు అవుతున్న దృష్ట్యా రోడ్ల పైకి కేజీ వీల్స్ తో వాహనాలు వస్తే కేసు నమోదు చేయడంతో పాటు జరిమానా విధిస్తామని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మధుకర్ హెచ్చరించారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని నిట్టూరు గ్రామం వద్ద రోడ్డు పై కేజీ వీల్స్ తో వెళ్తున్న ట్రాక్టర్ ను రూరల్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆ ట్రాక్టర్ ను తహశీల్దార్ ముందు హాజరుపరచగా, కేజీ వీల్స్ నడిపిన వారికి మొదటి సారి రోడ్డు పైకి రావడంతో 5 వేల రూపాయల జరిమానా



విధించారు. మరోసారి పట్టుబడితే కేసు నమోదు చేయడంతో పాటు 25 వేల రూపాయల జరిమానా విధిస్తామని రూరల్ ఎస్ ఐ మధుకర్ హెచ్చరించారు. వారి వెంట ఏ ఎస్ ఐ తిరుపతి,

పోషణ ఆరోగ్యమే కుటుంబ సౌభాగ్యానికి పునాది

భీమారం, ప్రభాతవార్త:

జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని భీమారం మండలం మేడిపల్లి సెక్టార్‌లో రత్నాలపల్లి, రాజలింగంపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పోషణ ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గాజోజి చారి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సీడీపీఓ జయప్రద, సూపర్వైజర్లు పాల్గొని తల్లులు, చిన్నారులకు ఆరోగ్య, పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ జయప్రద మాట్లాడుతూ, వర్షాకాలంలో కొత్త నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు పెరిగే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చిన్నారులకు నిర్ణీత సమయానికి



అన్ని టీకాలు వేయించడంతో పాటు గర్భిణులు, బాలింతలు పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. "కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యం" అని పేర్కొంటూ, ఆరోగ్యవంతమైన తల్లి-బిడ్డలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు. మూడేళ్ల నుంచి ఆరేళ్ల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని, అక్కడ అందించే ప్రాథమిక విద్య, ఆటలు, పోషకాహారం ద్వారా పిల్లలు మానసికంగా, శారీరకంగా, భావోద్వేగపరంగా సమగ్ర అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, సర్పంచ్ చేతుల మీదుగా యూనిఫాంలు పంపిణీ చేశారు. సర్పంచ్ గాజోజి చారి, ఉపసర్పంచ్ నేరేళ్ల సంజన, సూపర్వైజర్లు షైనీ మాథ్యూ, భాగ్యలక్ష్మి ,, అంగన్‌వాడీ టీచర్లు మమత, వనజ, కవిత, లక్ష్మి ,, ఆయాలు, తల్లులు, చిన్నారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చిరకాల కల సాకారం..

రూ.120 కోట్లకు పైగా రహదారి అభివృద్ధి పనులకు నిధులు

పసునూర్‌లో ఆది

శ్రీనివాస్‌కు పాలాభిషేకం

భీమారం / మేడిపల్లి, ప్రభాతవార్త :

వేములవాడ నియోజకవర్గంలో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంతో ప్రజల్లో ఆనందం నెలకొంది. చందుర్తి -మోత్కురావుపేట రహదారి అభివృద్ధికి రూ.17.06 కోట్లు, తండ్రియాల్ ఎక్స్ రోడ్ నుంచి కొడిమ్యాల్ వరకు రహదారి పనులకు రూ.14.49 కోట్లు, వేములవాడ-సిరికొండ రహదారి అభివృద్ధికి రూ.88.45 కోట్లు మంజూరుకావడంతో మొత్తం రూ.120 కోట్లకు పైగా నిధులు ఈ ప్రాంత అభివృద్ధికి కేటాయించబడ్డాయి.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతగా భీమారం మండలం పసునూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,



గ్రామస్తులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రహదారుల అభివృద్ధితో చందుర్తి, మోత్కురావుపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు రోజువారీ ప్రయాణాల్లో ఇబ్బందులు తగ్గి, ప్రాంతీయ అభివృద్ధికి ఈ పనులు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధినే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజర్ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, ఉపాధ్యక్షుడు తోకల నర్సయ్య, జిల్లా నాయకుడు నీరటి మల్లేశం, సర్పంచులు పుల్లూరి ఉమారాణి-దేవయ్య, దాసరి గణేష్, ఇట్టేడి రాజిరెడ్డి, బొమ్మెన ప్రశాంత్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భూరం అరుణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకోరుట్ల బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ అనూప్ రావు నివాసం లో మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఒక భారతీయ బారిష్టర్ విద్యావేత్త రాజకీయవేత్త హిందుత్వ కార్యకర్త, రాష్ట్ర జాతీయ ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేశారన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించినందుకు ప్రసిద్ధి చెందిన ఆయన హిందూ మహాసభ విడిపోయిన తర్వాత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారత దేశ పారిశ్రామలు, సరఫరాల శాఖ మంత్రిగా వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు నెహ్రూతో విభేదించిన తర్వాత లియాఖాత్ నెహ్రూ ఒప్పందానికి నిరసనగా ముఖర్జీ నెహ్రూ



మంత్రివర్గం నుండి రాజీనామా చేశారన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సహాయంతో ఆయన 1951లో భారతీయ జన సంఘ్ స్థాపించారు ఆయన 1943 నుండి 1946 వరకు అఖిల భారతీయ హిందూ మహాసభ అధ్యక్షుడిగా కూడా పనిచేశారని, 1953లో రాష్ట్ర సరిహద్దు దాటేందుకు ప్రయత్నించినప్పుడు ఆయనను జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారన్నారు. భారతీయ జనతా పార్టీ బిజెపి భారతీయ జనసంఘ్ వారసత్వ సంస్థ అయినందున దాని సభ్యులు ముఖర్జీని బిజెపి వ్యవస్థాపకుడిగా పరిగణిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ జగిత్యాల జిల్లా కార్యదర్శి సూదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, మ్యాకల గణేష్, గందే నవీన్, ఉపాధ్యక్షులు రంజిత్ రావు, గోనెల రాజశేఖర్, చట్పల్లి ఓం ప్రకాష్, కైరం కొండ రాజగంగారం, సీనియర్ నాయకులు ఉరుమాండ్ల చరణ్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ధమ్మా సంతోష్, బాల్క ప్రేమ్ సాగర్, వళ్ళోజి నగేష్, దామ శ్రవణ్, తోట దుర్గా ప్రసాద్, మహిళ మోర్చా అధ్యక్షురాలు పూర్ణిమ చౌదరి, నీలి గాయిత్రి, బీజేవైఎం కార్యకర్తలు, కొక్కుల బలరాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో 22 ఫిర్యాదులు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్ల డివిజన్ స్థాయిలో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 22 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో జీవాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్. జీవాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ పరిధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ హై స్కూల్ ను సందర్శించిన ఎంపీడీఓ అంజుమ

మేడిపెల్లి, ప్రభాతవార్త :

మండలం లోని కొండాపూర్ జిల్లాపరిషత్ హై స్కూల్ ను మండల అభివృద్ధి అధికారి అంజుమ సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆ భోజనం నాణ్యత, రుచి పరిశుభ్రతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేస్తూ, వారితో ఆత్మీయంగా మాట్లాడి చదువు, వారి లక్ష్యాలు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీసి, వారికి మంచి చదువుతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు.సర్పంచ్ సంజన శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయుల తో సమావేశమై, మధ్యాహ్న భోజన మెనూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సక్రమంగా అమలవుతోందా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు అందుతున్నాయా అనే విషయాలను తెలుసుకొని అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మెరుగైన పాఠశాల వాతావరణం కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.

మన్నెగూడెంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండల పరిధిలోని మన్నెగూడెం గ్రామంలోని సమతాస్థలం వద్ద భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి వేడుకలను సోమవారం గ్రామ ప్రజలు, దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం దశాబ్దాల పాటు పోరాడిన గొప్ప ప్రజా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశ రక్షణ, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తేలు రాజేందర్, మన్నెగూడెం మాదిగ సంఘం అధ్యక్షులు బేరన్ నర్సయ్య, మండల మాదిగ సంఘం అధ్యక్షులు ఎర్ర జగన్, ప్రముఖ నాయకులు దుంపల మనోజ్ రెడ్డి, అన్ రెడ్డి రాంరెడ్డి, అలాగే మాదిగ సంఘం నాయకులు ఏనుగంటి మురళి, అంబటి ఈశ్వర్, గోపి, ఎనుగంటి జలంధర్, రాజశేఖర్, జంబికుంట నగేష్, నేరెళ్ల విలేష్, సొన్న ప్రసాద్, నరేందర్, లక్ష్మ ణ్, నవీన్ పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకొని వ్యక్తి

ప్రాణాలను కాపాడిన కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణులకు

జిల్లా ఎస్పీ ప్రశంసలు

- నగదు రివార్డు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విధి నిర్వహణలో అప్రమత్తత, వేగవంతమైన స్పందన, మానవీయ దృక్పథంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన మల్యాల పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి మరియు వేణులను జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను గుర్తిస్తూ నగదు రివార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీసుల అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో స్పందించడం, మానవత్వంతో వ్యవహరించడం



ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. విధి నిర్వహణలో నిబద్ధత, సేవా భావంతో పనిచేసిన కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణులను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఇలాంటి సేవలు పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతాయని అన్నారు. నిన్న సాయంత్రం సుమారు 5.00 గంటల సమయంలో, మల్యాల మండలంలోని నూకపల్లి గ్రామ శివారులో రైల్వే ట్రాక్‌పై ఓ గుర్తుతెలియని వ్యక్తి గాయాలతో పడిఉన్నాడని డయల్100 ద్వారా సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి మరియు వేణు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఒక వ్యక్తి మానసిక పరిస్థితి సరిగా లేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గుర్తించారు. తలకు తీవ్ర గాయమై రైల్వే ట్రాక్‌పైనే పడిఉండటంతో ప్రాణాపాయం ఉన్నట్లు గ్రహించిన పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అతడిని ట్రాక్‌పై నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం ప్రథమ చికిత్స అందించి, 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి గాయపడిన వ్యక్తిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 22 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ గారికి నేరుగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను జిల్లా ఎస్పీ తెలుసుకొని సంబంధిత పత్రాలను పరిశీలించి ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు శాఖ ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ గారు తెలిపారు.

సొడలమ్మ ఆలయ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో నిర్వహించిన శ్రీ చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, బోనాల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, సర్పంచ్ కొడిమ్యాల గడ్డం జీవన్ రెడ్డి, నేరెళ్ల మహేష్, బండ శ్రీనివాస్ రెడ్డి, గుడి మల్లికార్జున్ రెడ్డి, కొండూరి రాజేష్, పర్లపల్లి ప్రసాద్, యువ జన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, గాజుల అజయ్, మేకల మల్లేశం, హనుమండ్ల అజయ్ రెడ్డి, గోల్కొండ రాజు, సునీల్ రెడ్డి, గోగూరి శేఖర్, మండల ప్రశాంత్, నోముల తిరుపతి, చిర్ర ప్రసాద్, సంతోష్, రాఘవ్ రెడ్డి, రాజమల్లు, కత్తి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్, ఆపి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో రక్త దాన శిబిరంజగిత్యాల శాసన సభ్యులు, కంటివైద్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు లో రక్తదాన శిబిరం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్, ఆపి మరియు మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా. మైత్రి రెడ్డి, పాథలోజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రవీణ్, ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల క్రిష్ణ, టీవీ సూర్యం రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏ వి ఎల్ ఎన్ చారి, మరియు రోటరీ, రెడ్ క్రాస్ సొసైటీ, ఆపి ప్రైవేంటివ్ హెల్త్ క్లినిక్ టీం సభ్యులు కొమురవెల్లి వేణుగోపాల్, పాత్రెపు భూమేష్, మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకు గురవుతున్న డబుల్ బెడ్రూం లబ్ధిదారులు

ఇంగ్లీష్ పత్రాలపై బలవంతపు సంతకాలు

కలెక్టర్ కు పిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల అర్బన్ లబ్ధిదారులకోసం నిర్మించిన నూకపెల్లి డబుల్ బెడ్రూంలలో ఇళ్లు పొందిన 4300 మంది పేదలను మున్సిపల్ అధికారులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జయశ్రీ సోమవారం ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇళ్లు కేటాయించి మూడు ఏళ్ల తర్వాత ఇప్పుడు లబ్ధిదారులకు జగిత్యాల మున్సిపల్ అధికారులు ఒక్కొక్కరికి ఫోన్ చేసి పిలిపించి, ఇంగ్లీష్‌లో ఉన్న పత్రాలపై గుడ్డిగా సంతకాలు చేయిస్తున్నారని జయశ్రీ ఆరోపించారు. ఆధార్‌కు లింక్ అయిన ఫోన్‌కు వచ్చే ఓటీపీ కూడా లాక్కుని ఆన్‌లైన్ చేస్తున్నారని తెలిపారు. "పత్రంలో ఏముందో తెలియదు, ఇల్లు లాక్కుంటారేమోనన్నే భయంతోనే పేదలు సంతకాలు పెడుతున్నారని ఇది మోసమని జయశ్రీ మండిపడ్డారు. నిధుల కోసమే అని కమీషనర్ చెప్పినా, అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదన్నారు. వెంటనే దీనిపై స్పందించి అధికారులు వివరాలను తెలుగులో ప్రజలకు విడుదల చేయాలన్నారు. ఎవరి ఇళ్లు రద్దు కావని బహిరంగ భరోసా ఇవ్వాలని,ప్రతి వార్డులో మైక్‌ల ద్వారా, పేపర్ల ద్వారా వివరణ ఇవ్వాలని ఆమే డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జయశ్రీ హెచ్చరించారు.

ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధించాలి

భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అరవ చంద్రశేఖర రాజు అన్నారు. ఈ మేరకు సోమవారం ఇతర నాయకులతో కలిసి రాజు ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏసీఎస్ రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల భూ, జల, వాయు కాలుష్యంతో పాటు క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్లాస్టిక్ వల్ల జంతువులు కూడా మృతి చెందుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫంక్షన్ హాల్స్‌లో స్టీల్ వస్తువులు వాడాలని సూచించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నరేందుల శ్రీనివాస్, వేముల దేవరాజు, కొత్తకొండ బాలయ్య, ఎడమల వెంకట్ రెడ్డి, గదాస్ భూమన్న, చిలుక రాజన్న, ఆడెపు జానయ్య, నాయిని సంజీవరావు, బొందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నివారణపై విద్యార్థులకు అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బాల్యవివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యవివాహాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైల్డ్ వెల్ఫేర్ విభాగం సఖి ప్రోగ్రాం నిర్వాహకురాలు ఎ. శారద మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల ద్వారా ఎదురయ్యే మోసాలు, ప్రమాదాలపై విద్యార్థులకు వివరించారు. డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ (డిహెచ్ఇడబ్ల్యూ) ప్రతినిధి బి. స్వప్న లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, బాల్యవివాహాల చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మరో ప్రతినిధి కే. గౌతమి యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరాన్ని వివరిస్తూ డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి. భాస్కర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు అమలు చేస్తున్నాం

బిజెపి నిరాధార ఆరోపణలు మానుకోవాలి

మెట్‌పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : అభివృద్ధి పనులను కాంగ్రెస్ అడ్డుకుంటుందని బిజెపి నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ పేర్కొన్నారు.సోమవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసోద్దీన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, మెట్‌పల్లి పట్టణ అభివృద్ధి, స్థానిక రాజకీయ పరిణామాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందని నాయకులు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు పార్టీలకతీతంగా మెట్‌పల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల వార్డుల్లో కూడా అవసరమైన పనులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెట్‌పల్లి ప్రాంత ప్రజలకు సుమారు రూ.7.50 కోట్ల ఆర్థిక సహాయం మంజూరైందని తెలిపారు. అలాగే 14వ వార్డులో నిలిచిపోయిన అభివృద్ధి పనులను కాంట్రాక్ట్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని జువ్వాడి నర్సింగరావు హామీ ఇచ్చారని వెల్లడించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనికెల నవీన్‌పై పలు ఆరోపణలు చేశారు. ప్రభుత్వ అధికారులను బెదిరించడం, పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం, ఇంటి నిర్మాణాలు చేపడుతున్న ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను త్వరలో ప్రజల ముందుంచుతామని తెలిపారు. అలాగే 14వ వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష భర్త నవీన్ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యం కల్పించకుండా వారి కుటుంబ సభ్యులు విలేకరుల సమావేశాలు నిర్వహించడం మహిళా ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలిగించే చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరిస్తూ, అవసరమైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసోద్దీన్‌తో పాటు కౌన్సిలర్లు, మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, మునుగొండ నరేష్, అజయ్, షేక్ మొహమ్మద్, గజం రవి, జాజర్ల రాజగోపాల్, బర్ల సూరి, బత్తుల భరత్, బర్ల వంశీ, లతీఫ్ ఖాన్, పసీ బేగ్, వంగ వేణు, జాకీర్, సాము తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం

వార్డులలో వర్షాకాలం నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేస్తోందని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తెలిపారు. సోమవారం పట్టణంలోని 4వ, 17వ వార్డుల్లో చైర్మన్ లింబాద్రి విస్తృతంగా పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లపై నిల్వ ఉన్న వర్షపు నీటితో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించిన చైర్మన్ వెంటనే స్పందించారు. బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో రోడ్లపై పేరుకుపోయిన మట్టి, పూడికను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టించారు. ఈ సందర్భంగా మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ యంత్రాంగంతో ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. వార్డుల్లోని చిన్నచిన్న సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు మున్సిపల్ సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైలారపు రాంబాబు, 4వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, శానిటరీ జవాన్ ముజీబ్, నరేష్ తదితర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎర్డండిలో పూజారి అదృశ్యం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని ఎర్డండి గ్రామంలో పూజారిగా సేవలందిస్తున్న యువ పురోహితుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఎస్సై నవీన్ తెలిపిన వివరాల ప్రకారం, ఎర్డండి గ్రామానికి చెందిన దోమకొండ ఓంకార్ శర్మ మనుమడు కులకర్ణి ప్రాణవ నరహరి (మెదక్) గత ఐదేళ్లుగా ఎర్డండి గ్రామంలో తన అమ్మమ్మ ఇంట్లో నివసిస్తూ గ్రామంలోని గంగామాత ఆలయం, రామాలయంలో పురోహిత సేవలు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు ఉదయం గంగామాత ఆలయంలో, సాయంత్రం రామాలయంలో పూజలు నిర్వహించే ప్రాణవ నరహరి, ఈ నెల 5వ తేదీ సాయంత్రం రామాలయంలో పూజ చేసేందుకు వెళ్లి అనంతరం ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. ఈ ఘటనపై ఆయన తండ్రి దత్తాత్రేయ (మెదక్) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నవీన్ వెల్లడించారు. పూజారి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఇంటింటికి వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇబ్రహీంపట్నం మండలం లోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించి, సీఎం సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా డబ్బా, వర్షకొండ, ములారాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గొదూర్, ఇబ్రహీంపట్నం గ్రామాల్లోని మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ.6,14,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, ఉప సర్పంచ్ ముక్కెర సతీష్ యాదవ్, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, నేమూరి సత్యనారాయణ, గోపిడి లక్ష్మత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

సాతారంలో పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనుల పరిశీలన

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ సివిల్ నిర్మాణ పనులను రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి సోమవారం పరిశీలించారు.ఈసందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత,మౌలిక వసతులను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అలాగే పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో మల్లాపూర్ ఎంఈఓ దామోదర్ రెడ్డి,సర్పంచ్ నారాయణ, ప్రధానో పాధ్యాయులు శేషగిరి,భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా మొత్తం 29 మంది లబ్ధిదారులకు రూ.6,78,000/ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి జావిద్,దీకొండ విష్ణు, వొజ్జెల శ్రీనివాస్,ఆకుల ప్రవీణ్,జోగ జగదీశ్వర్, రాజేశ్వర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో వ్యక్తి ఆత్మహత్య

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్‌లో సుతారి పెద్ద ఉమ్మయ్య (50)సోమవారం ఉరివేసుకుని మృతిచెందాడు. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు, గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారు జామున ఇంటి వరండాలో ఉరివేసుకున్నట్లు మృతుడు భార్య సుతారి లక్ష్మి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెట్‌పల్లి ఎస్సై తెలిపారు

నేడు స్వామి వారి మాస కల్యాణం

నార్కట్ పల్లి ప్రభాతవార్త జూలై 06 నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో నేడు శ్రీ రుక్మిణి సత్యభామ సహిత శ్రీ వారిజాల వేణు గోపాలస్వామి మాస కల్యాణం ఘనంగా నిర్వహించబడునని ఆలయ చైర్మన్ ప్రసాద్, కమిటీ సభ్యులు తెలిపారు. కళ్యాణం అనంతరం దోసపాటి జనాభాయ్ దాతృత్వంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల మాస కల్యాణ మహోత్సవాన్ని వీక్షించాలని కోరారు.

ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపాలి

తహసీల్దార్ రాచకట్ల సురేష్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సోమవారం స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఎన్యూమరేషన్ ఫారాల నింపుదలపై అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఇంటిని సందర్శించి అర్హుల వివరాలను పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా



నింపాలని,నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలోఆర్ ఐ సంతోష్,గ్రామ స్థాయి అధికారి ఆంజనేయులు,బి ఎల్ వో లు పాల్గొన్నారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు కార్యకర్తలకు స్ఫూర్తి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యములో సోమవారం మండల కేంద్రములో చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం అనంతరం దేశ రాజకీయాల్లో జాతీయవాదానికి బలమైన పునాదులు వేసిన మహానేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు దేశ సమాఖ్య వాదం సిద్ధాంతాల కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు,ఇద్దరు ప్రధానులు ఉండరనే నినాధముతో జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికి వ్యతిరేకంగా పోరాడి భారత సమైక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన



అమరుడని కొనియాడారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి,కాసోడి రమేష్,కోల కృష్ణ, వార్డు సభ్యులు మరుగుల వేణు గోపాల్,పవ్వుల శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు దీటి సత్తయ్య,చిర్రం మహేష్,పున్నాం అనిల్,దొర గండ్ల చంద్ర శేఖర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలో భారత మాజీ ఉపప్రధాని, నవభారత నిర్మాత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ చౌక్ లో బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజ్ మాట్లాడుతూ దేశ బాబు జగ్జీవన్ రామ్ రాజకీయ ప్రస్థానం దేశ చరిత్రలోనే చిరస్మరణీయమైనదని కొనియాడారు. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా దేశాన్ని ఆహార సంక్షోభం నుండి గట్టెక్కించడంలో, హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో ఆయన పాత్ర మరవలేనిదన్నారు. 50



సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంట్ సభ్యుడిగా సేవలందించి ప్రపంచ రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, బొద్దుల శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, కాంగ్రెస్ నాయకులు కత్తెర దేవదాసు, రాము, మంగ, కిరణ్ లతో నాయకులు తదితరులు పాల్గొన్నారు

17వ పోలీస్ బెటాలియన్‌కు నూతన కమాండెంట్ బాధ్యతలు స్వీకరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని 17 వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ గా పిజెపిసి ఛటర్జీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ రాష్ట్ర ఇంటెలిజెన్స్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కమాండెంట్ ఛటర్జీ సాధారణ బదిలీపై 17వ పోలీస్ బెటాలియన్ లో నూతన కమాండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమాండెంట్ మాట్లాడుతూ, బెటాలియన్ క్రమశిక్షణ, సమర్థత, ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తూ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి బెటాలియన్ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి ఎగుర్ల ప్రశాంత్ రాజీనామా.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఎగుర్ల ప్రశాంత్ తెలిపారు.తన రాజీనామా లేఖను జిల్లా, స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు సోషల్ మీడియా ద్వారా పంపినట్లు ప్రశాంత్ పేర్కొన్నారు. ప్రశాంత్ రాజీనామా విషయం మండలంలో చర్చనీయాంశమైంది.పార్టీ కోసం పనిచేయాల్సింది పోయి,కొందరు లీడర్లు తమ వ్యక్తిగత పనులు చేయాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆరోపిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్లు ప్రశాంత్ వెల్లడించారు.పదవి లేకున్నా నేను కాంగ్రెస్ కార్యకర్తనే,పార్టీ కోసం చివరి వరకు కష్టపడతా అంటూ ప్రశాంత్ స్పష్టం చేశారు

చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలతో చేపల ఉత్పత్తి పెరుగుదలతో మత్స్యకారులకు ఆదాయం వృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రపంచ బ్యాంక్ బృందం, కేంద్ర ప్రభుత్వ అధికారులు, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు చైర్మన్ కమిటీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలిశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో మత్స్యకారుల ఆర్థిక వృద్ధికి దోహద పడుతుందని తెలిపారు. దీంతో చేపల ఉత్పత్తి పెరుగుతుందని మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కొనసాగుతుందని తెలిపారు. సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు.క్షేత్రస్థాయిలో పరిశీలించి బోయినపల్లి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని బృందం సందర్శించింది. ఉత్పత్తి వివరాలు, ఆదాయం, నిర్వహణ పై అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వరల్డ్ బ్యాంక్ బృందం కమిటీ సభ్యులు జూలియన్ మిలియన్, అనుజా శుక్లా, ఆర్పీ సిలార్డ్, ఇంతిసార్ ఎ. సిద్దిఖీ, దీపా సుమన్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల పడిగాపులు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామములో పెర్టిలైజర్ షాపు వద్ద యూరియా కోసం వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అక్కడికి వచ్చిన ఆయాగ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం యూరియా బుక్ చేసుకుని షాప్ ల వద్ద ఉదయం నుంచి వేచి చూస్తున్న సాయంత్రం రా,రేపు రా,మాపు రా అంటూ పొంతనలేని సమాధానాలు చెబుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. యూరియ తీసుకుంటే ఇతర ఎరువులను కొనాలని రైతులను షాప్ యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారని రైతులు అన్నారు.రశీదు పత్రములో గమనిక అని రాసి సరుకులు తీసుకున్న నుండి డబ్బులు చెల్లించే వరకు వడ్డీ తీసుకోవడం నిబంధనల కు విరుద్ధమని రైతులు అన్నారు.

సిరిసిల్ల వార్త



బాధితుల సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ డే జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి 144 దరఖాస్తులు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజావాణి కి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. హైదరాబాద్ లో నిర్వహించే ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిరిసిల్ల ప్రజావాణికి 4, వేములవాడ ప్రజావాణికి రెండు దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ని ఖితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ సిబ్బందికి మంజూరైన రెయిన్ కోట్స్ సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా ,పోలీసు సిబ్బంది సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని రెయిన్ కోట్స్ అందించడం జరిగిందన్నారు. విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బీర్పూర్ మండలంలో టీ.వీ.ఆర్.కె కోఆర్డినేటర్ డా. విజయ్ భాస్కర్ క్షేత్ర సందర్శన

రైతులకు సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కండేనకుంట, కోల్వాయి, తుంగుర్ మరియు బీర్పూర్ గ్రామాలలో సోమవారం డి వి ఆర్ కె కోఆర్డినేటర్ డా. ఎ. విజయ్ భాస్కర్ విస్తృతంగా క్షేత్ర సందర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని పత్తి, వరి నర్సరీలు మరియు మొక్కజొన్న విత్తే పొలాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆయా పంటలలో రైతులు అనుసరించాల్సిన ఉత్తమ సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు ప్రత్యేక అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా డా. ఎ. విజయ్ భాస్కర్ మాట్లాడుతూ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. పత్తి పంటలో చీడపీడల నివారణ: ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి గమనించబడింది. వీటి సమర్థవంతమైన నివారణకు లీటర్ నీటికి ఏసిఫేట్ 1.5 గ్రాములు లేదా మోనోక్రోటోఫాస్/క్లోరోపైరిఫాస్ 2.0 మి.లీ. మందును, 5 మి.లీ. వేపనూనెతో కలిపి పొలంలో పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వరి నాట్లు వేసే సమయంలో పొలంలో కాలిబాటల నిర్వహణ తప్పనిసరిగా చేపట్టాలన్నారు. అలాగే ముదిరిన వరి నారు నాటేటప్పుడు మొక్కల పై భాగాన్ని కత్తిరించి నాటడం ద్వారా మంచి పెరుగుదల వస్తుందని, అంతేకాకుండా చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని వివరించారు. ప్రస్తుతం వర్షాలు అనుకూలంగా కురుస్తున్నందున, రైతులు ఆరుతడి పంటలతో పాటు కూరగాయల పంటలను కూడా విత్తుకోవడానికి ఇది మంచి తరుణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.ఈ.ఓ శిరీష తో పాటు ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ మండల సర్వసభ్య సమావేశం

అభివృద్ధి పనులపై ఎంపిడిఓ రామదేవి సమీక్ష

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండల కేంద్రంలో ఎంపిడిఓ రామదేవి ఆధ్వర్యంలో బిపిడిపి,జిపిడిపి శిక్షణా కార్యక్రమం,మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం రోజున నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు,రాబోయే ప్రణాళికలపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యంగా గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం బిపిడిపి, జిపిడిపి ప్రణాళికల రూపకల్పనపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అలాగే 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా నిధుల మంజూరుపై దిశా నిర్దేశం చేశారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,డ్రైనేజీల పూడికతీత,తాగునీటి క్లోరినేషన్,లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడం వంటి వర్షాకాల సన్నద్ధత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎంపిడిఓ అధికారులను ఆదేశించారు.గ్రామాలను వైబ్రెంట్ విలేజ్‌లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు,మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి వి.ఓ.ఏ.భవనాల నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో,సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,అర్హులైన లబ్ధిదారులకు నిధులు సకాలంలో అందేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ, సూపరింటెండెంట్, వివిధ శాఖల ఏఈలు, మండల విద్యాధికారి,మండల వ్యవసాయ అధికారి,ఇతర అన్ని లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ భూమి కబ్జాను తొలగించాలని ప్రజావాణిలో పిర్యాదు

అధికారుల నిరక్ష్యంతో రైతులకు కష్టాలు

జగిత్యాలటౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో ఒక వ్యక్తి దారి కబ్జా చేయడంతో తమ పొలాలకు మరియు ఇతర వృత్తుల ప్రజలు వెళ్ళడానికి అవస్థలు పడుతున్నారు అని గ్రామానికి చెందిన చెందిన ఏదే ముని రెడ్డి అనే వ్యక్తి సోమవారం ప్రజావాణిలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు పిర్యాదు అందజేశాడు. ఈ సందర్భంగా ముని రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 162 లో రెండు బండ్ల బాటలు కలవు. అందులో ఒక్కటి నక్షతో కూడా ఉన్నది అది కుంట కట్ట ప్రక్క గుండా వెళుతుంది. ఈ సర్వే నెంబర్లోని వ్యక్తులు మోకా కన్నా అధికముగా రికార్డు ఉండటం వల్ల ఒక బండ్ల బాటను కన్నయ్య కుంట కట్ట ప్రక్కన వెళ్ళు దారి కబ్జా చేసారు, ఈ దారి గుండా సుమారుగా 50 మందిగా పైగా రైతులు, మత్స్యకారులు, పశుకాపరులు గత 70 సంవత్సరాల పైగా వాడకం చేస్తూ వారి పోలాలకు వెళ్ళేవారు అయితే ఇట్టి సర్వే నెం.లోని రెడ్డివేని, నీలయ్య అనువ్యక్తి గతంలో చెన్నాడి సత్యనారాయణరావుమరియు రెడ్డ వేని కొమురయ్య అను వ్యక్తుల దగ్గర కొన్న ఈ భూమి సాధా బైనామాలు పరిశీలించకుండానే, మోఖా ఎంక్వైరీ చేయకుండానే అధికారుల నిరక్ష్యం వల్ల అతను కబ్జాకు ఉన్న భూమి కన్నా ఎక్కువగా రికార్డులో మార్పు చేసుకున్నాడు. సాధా బైనామా అప్రూవల్ ఇవ్వకుండా నీలయ్యకు పట్టా పాస్ బుక్ జారీ చేశారు. ఇతను తన కోడలు రెడ్డివేని కొమురవ్వ అను వ్యక్తికి గిఫ్ట్ డీడ్ చేశారు. ఇతని కొడుకు రెడ్డివేని శంకరయ్య మరియు శంకరమ్మ భర్త కొమురవ్వ బండ్ల బాట దారి క్రింద రికార్డు చేసిన ఖాతా నెం: 20001302. లోని 010 గుంటలు భూమిని పహాణిలో గల భూమిని మరల రికార్డు చేపించుకొని ఇట్టి దారి గుండా వెళ్ళే రైతులను, మత్స్యకారులను, పశుకాపరులను, పోనివ్వకుండా కబ్జాచేసి ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయమై గతంలో కొడిమ్యాల ఎమ్మార్వో కార్యాలయం నందు దరఖాస్తు ఇవ్వగా నల్లగొండ గ్రామ జీపీఓ విచారణ చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు, కావున ఇట్టి బండ్ల బాట క్రింద తోలగించిన 010 గుంటలు యదావిధిగా బండ్ల బాట క్రింద రికార్డు చేయగలరు మరియు రెడ్డవేని నీలయ్య యొక్క సాధా బైనామా కాగితాలు పునఃపరిశీలన చేసి రికార్డు చేసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము అన్నారు. నష్టపోతున్న రైతులుఏడే మునిరెడ్డి రేగుల లస్మయ్య, మొగిలి లచ్చయ్య, మొగిలి చిన్న నర్సయ్యతో పాటు దాదాపు 50 మంది ఉన్నారని అన్నారు.

సొడలమ్మ ఆలయ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో నిర్వహించిన శ్రీ చౌడాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం, బోనాల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ శ్రీలత రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కడారి మల్లేశం, సర్పంచ్ కొడిమ్యాల గడ్డం జీవన్ రెడ్డి, నేరెళ్ల మహేష్, బండ శ్రీనివాస్ రెడ్డి, గుడి మల్లికార్జున్ రెడ్డి, కొండూరి రాజేష్, పర్లపల్లి ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, గాజుల అజయ్, మేకల మల్లేశం, హనుమండ్ల అజయ్ రెడ్డి, గోల్కొండ రాజు, సునీల్ రెడ్డి, గోగూరి శేఖర్, మందల ప్రశాంత్, నోముల తిరుపతి, చిర్ర ప్రసాద్, సంతోష్, రాఘవ్ రెడ్డి, రాజమల్లు, కత్తి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తుంగుర్ గ్రామంలో అంబరాన్నంటిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుల అర్షకొట లక్ష్మీ నర్సింగరావు ఆధ్వర్యంలో సంబరాలు

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగుర్ గ్రామంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, అంబరాన్నంటేలా జరిగాయి. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని స్థానిక శివాలయంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆర్షకోట లక్ష్మీ నర్సింగరావు (బంటి) ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆలయంలో పూజల అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ మిఠాయిలు పంపిణీ చేశారు.తుంగుర్ గ్రామం తరఫున స్థానిక నాయకులు కాంగ్రెస్ శ్రేణులు,యువత, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు ఉత్సాహంతో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగన్న , మాజీ ఉప సర్పంచ్ బుచన్న, దేవస్థానం వైస్ ఛైర్మన్ సంతోష్ రావు, యువ నాయకులు మర్రిపల్లి శ్రీనివాస్,గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మళ్ళీ కేసీఆర్ గారే రావాలి: రేచపెల్లి గ్రామంలో వృద్ధుడి ఆకాంక్ష

సారంగాపూర్ ప్రభాత వార్త :

తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ గారి ప్రభుత్వం వస్తేనే తాము సంతోషంగా ఉంటామని, ఆయన లాంటి నాయకుడు ఈ లోకంలో మరొకరు లేరని సారంగాపూర్ మండలం రేచపెల్లి గ్రామానికి చెందిన ఒక వృద్ధుడు తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.సోమవారం రేచపెల్లి గ్రామంలో పర్యటించిన జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్‌తో సదరు వృద్ధుడు ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ గారి పాలనను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మళ్ళీ కేసీఆర్ గారు అధికారంలోకి వస్తేనే తమ జీవితాలు బాగుపడతాయని, పేద ప్రజల కష్టాలు తీరతాయని ఆయన మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత సురేష్ ఎదుట స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పట్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజాభిమానానికి ఈ ఘటనే నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్ఓలే కీలకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ ప్రతి అర్హులైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా బూత్ స్థాయిలో చురుకుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, కోరుకంటి చందర్ బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) సూచించారు.గంగానగర్ పట్టణ అధ్యక్షుడు అచ్చ వేణు అధ్యక్షతన సోమవారం 5వ డివిజన్ బీఎల్ఏల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఓటర్ల నమోదు, మార్పులు, సవరణలు, వివరాల పరిశీలన వంటి అంశాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి బూత్ పరిధిలో పార్టీ నాయకులు, బీఎల్ఏ లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, పార్టీ చేపట్టిన "మీ బూత్-మీ బాధ్య త" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం బూత్ లెవల్ ఏజెంట్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూల విజయరెడ్డి, 5వ డివిజన్ ఇన్‌చార్జి సకి నాల ప్రతాప్, నారాయణదాసు మారుతి, అల్లం ఐలయ్యబీఎల్ఏలు పాల్గొన్నారు

సర్‌లో సర్వం గందరగోళమే..!

పెరుగుతున్న సందేహాలు -సాఫ్ట్‌వేర్ లోపాలు.. పేర్ల వ్యత్యాసాలతో వేలాది మందికి ఇబ్బందులు - డిజిటలైజేషన్ మందగమనం.. బీఎల్‌వోలపై పనిభారం -గడువు పెంచాలని రాజకీయ పార్టీల డిమాండ్..

గోదావరిఖని, ప్రభాతవార్త: .

.... భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియ ప్రారంభమైన కొద్ది రోజులకే వివాదాల కేంద్రంగా మారుతోంది. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు మాత్రం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. రామగుండం నియోజకవర్గంతో పాటు పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ ఈ ప్రక్రియపై ఓటర్లు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించాలి. కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన పత్రాలను పరిశీలించి ఎన్యూమరేషన్ ఫారాలను అందించాలి. అయితే క్షేత్రస్థాయిలో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో బీఎల్‌వోలు కమ్యూనిటీ హాళ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు లేదా బూత్ కేంద్రాల వద్ద నుంచే ఫారాలను పంపిణీ చేస్తున్నారని, ఇంటింటి సర్వే నామమాత్రంగానే సాగుతోందని స్థానికులు చెబుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఫారాలు అందకపోవడం, ఒకే కుటుంబానికి వేర్వేరు సూచనలు ఇవ్వడం, ఎవరికైనా ఒక ఫారం, మరొకరికి రెండు ఫారాలు ఇవ్వడం వంటి ఘటనలు గందరగోళానికి దారితీస్తున్నాయని సమాచారం.సాంకేతిక సమస్యలు కూడా ఈ ప్రక్రియను మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఇతర గుర్తింపు పత్రాల్లో పేర్ల క్రమం మారడం లేదా స్పెల్లింగ్‌లో స్వల్ప తేడాలు ఉండటం వల్ల ఆన్‌లైన్ ఈసైన్ ప్రక్రియ పూర్తికావడం లేదని పలువురు ఓటర్లు వాపోతున్నారు. వివాహానంతరం ఇంటిపేర్లు మారిన మహిళలు, వృద్ధులు, డిజిటల్ సేవలపై అవగాహన లేని గ్రామీణ ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. సాఫ్ట్‌వేర్‌లో చిన్నపాటి వ్యత్యాసాలను కూడా లోపాలుగా గుర్తించడం వల్ల దరఖాస్తులు పెండింగ్‌లో పడుతున్నాయని సమాచారం.ఇక డిజిటలైజేషన్ ప్రక్రియ ఆశించిన వేగంతో సాగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఫారాల అప్‌లోడింగ్ మందగమనంలో కొనసాగుతుండటంతో ఇప్పటికే సమర్పించిన దరఖాస్తుల స్థితిగతులపై ఓటర్లకు స్పష్టత లేకుండా పోతోంది. బీఎల్‌వోలు ఓటర్ల జాబితా సవరణతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన విధులు కూడా నిర్వర్తించాల్సి రావడం వల్ల క్షేత్రస్థాయిలో నాణ్యమైన పరిశీలనకు సమయం సరిపోవడం లేదని అధికారవర్గాల్లోనే చర్చ జరుగుతోంది.ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సరైన ధృవీకరణ లేకుండా ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే పరిస్థితి ఏర్పడుతుందేమోనన్న ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో కొనసాగడం ఎన్నికల సంఘం బాధ్యత. , డిజిటలైజేషన్ పూర్తయ్యే వరకు తదుపరి చర్యలను నిలిపివేసి, ప్రక్రియకు కనీసం మరో నెల రోజుల గడువు ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నాయి. నియోజకవర్గంలో ఇప్పటికే అనేక మంది ఓటర్లు తమ దరఖాస్తుల స్థితిగతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫారాలు సమర్పించినప్పటికీ అప్‌లోడ్ అయ్యాయా లేదా అనే సమాచారం అందడం లేదని, సాంకేతిక సమస్యల కారణంగా తమ ఓటు హక్కు దెబ్బతినకూడదని కోరుతున్నారు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, సాఫ్ట్‌వేర్ లోపాలను వెంటనే సరిదిద్దడంతో పాటు ప్రతి ఓటరికి స్పష్టమైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు కావడంతో, ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రతి అర్హ ఓటరికి న్యాయం జరిగేలా నిర్వహించడం ఎన్నికల సంఘం ముందున్న ప్రధాన సవాలుగా మారింది.

మానకొండూర్ లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతదేశ సమైక్యతకు, జాతీయవాద సిద్ధాంతాలకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బిజెపి



పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం నిరంతరం పోరాడిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. భారతదేశంలో "ఒకే దేశం - ఒకే రాజ్యాంగం - ఒకే జెండా" అనే సిద్ధాంతాన్ని బలంగా సమర్థిస్తూ దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడని పేర్కొన్నారు.ఆయన ఆశయాలు, దేశభక్తి, త్యాగస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని, ప్రతి కార్యకర్త ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సొన్నకుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు ఎదులాపురం అశ్విన్ తేజ, కార్యవర్గ సభ్యులు చామంతుల నరేందర్, కొండ్ర సురేష్, బీజేవైఎం నాయకులు బండి అఖిల్, వ్యాట కిషన్ రెడ్డి మండల పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ బియ్యం అక్రమ దారి మళ్లింపు నిందితుడిపై పీడీ యాక్ట్ అమలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం కలిగిస్తున్న వారిపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కఠిన చర్యలు చేపట్టింది. కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌కు చెందిన బండారి మారుతి కాట్నపల్లిలోని రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్నర్ పై పీడీ యాక్ట్ అమలు చేశారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వుల మేరకు సుల్తానాబాద్ సీఐ పి రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్ కరీంనగర్ జిల్లా జైలుకు వెళ్లి నిందితుడికి పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేసి చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. నిందితుడు 202324 రబీ, ఖరీఫ్ సీజన్లలో పౌర సరఫరాల సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, ప్రభుత్వానికి అప్పగించాల్సిన 7,624.867 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందజేయకుండా ఇతర మిల్లులకు విక్రయించాడు. దీనివల్ల ప్రభుత్వానికి 27 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. నిందితుడిపై 2024 నుంచి 2026 వరకు పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో నాలుగు కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పేదల బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ కేసులో కృషి చేసిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సీఐ రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్‌లను సీపీ అభినందించారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు..


పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల కేంద్రంలో తూర్పు దర్వాజా వద్ద సోమవారం మాజీ దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను గ్రామ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, మండల నాయకులు పిట్టల మధు, గసిగంటి సంపత్, మండల నాయిని బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు నడి గొట్టి క్రాంతి, అంజయ్య, శంకర్, ఎండి తాజుద్దీన్, బాబుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



అల్ఫోర్స్ ఉమెన్స్ కళాశాలకు జాతీయస్థాయి అవార్డు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్‌కు అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ,పీజీ కళాశాలకు జాతీయ స్థాయి "బెస్ట్ ప్లేస్‌మెంట్ అండ్ కెరీర్ డెవలప్‌మెంట్ అవార్డు - 2026" దక్కిందనీ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు.. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని గురుగ్రామ్‌లో జూలై 4న జరిగిన ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డ్స్-2026 కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పూటుకూరి రవీందర్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని స్వీకరించారనీ తెలిపారు. అడ్రెన్యూర్ కన్సల్టెన్సీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 1983 ప్రపంచకప్ విజేత, మాజీ క్రికెటర్ సందీప్ పాటిల్ చేతుల మీదుగా రవీందర్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపు ణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తూ, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తున్నందుకు కళాశాలకు ఈ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, వారి ఉజ్వల భవిష్యత్తుకు కళాశాల కట్టుబడి ఉందని, జాతీయ స్థాయిలో లభించిన ఈ గౌరవం తమ బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ విజయం పట్ల కళాశాల అధ్యాపకులు, సిబ్బంది,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ చైర్మన్‌కు అభినందనలు తెలిపారు.



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా అత్యంత



ప్రాధాన్యమిచ్చి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 169 దరఖాస్తులు వచ్చాయి. అందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 67, కరీంనగర్ నగరపాలికకు 54 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు...

కన్న బిడ్డలే కడుపు కోతకు కారణం...

-- వృద్ధాప్యంలో ఆస్తి కాజేసి, కన్నవారిని కడగండ్ల పాలు చేసిన మనవళ్లు..!

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

"కన్నతల్లి కడుపు చల్లగా చూడని వాడు, పుడమి మీద భారం" అన్న నానుడిని నిజం చేస్తూ, కన్నతల్లిదండ్రుల వలె ఆదరించాల్సిన మనవళ్లు, వారే ఆస్తి కోసం కడగండ్ల పాలు చేస్తున్న వైనం హుజూరాబాద్‌లో కలకలం రేపింది. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ముషం వీరమల్లు - బుచ్చి మల్లమ్మ అనే వృద్ధ దంపతులు పక్షవాతం, వృద్ధాప్య అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, న్యాయం కోసం



సోమవారం ఆర్డీఓ కార్యాలయాన్ని ఆశ్రయించారు. "కన్నవారు కడుపు కట్టుకుని సాదితే, కన్న సంతానం కన్నీళ్లు మిగిల్చారు" అన్న చందంగా, చిన్న కొడుకు మరణాంతరం తన పిల్లలనే (మనవళ్లు) సొంత బిడ్డల్లా సాది, అప్పులు చేసి మరీ ఉన్నత చదువులు చదివించారు. అప్పుల పాలైన తాతా నానమ్మలను ఆదుకోవాల్సింది పోగా, వారి పేరు మీద ఉన్న విలువైన భూమిని తాతకు తెలియకుండానే దొంగతనంగా రీ రిజిస్ట్రేషన్ చేసుకుని, ఇప్పుడు కనీస ఆదరణ కూడా చూపకుండా వదిలేశారు. ముఖ్యంగా లక్షలు ఖర్చు చేసి చదివించిన మనవడు ప్రశాంత్, నేడు ఉన్నత ఉద్యోగంలో ఉన్నా తన బాధ్యతలను విస్మరించడం వారిని తీవ్ర వేదనకు గురిచేస్తోంది. తమకు జరిగిన అన్యాయంపై స్పందించిన వృద్ధ దంపతులు, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం 2007 లోని సెక్షన్ 23 ప్రకారం, మోసపూరితంగా జరిగిన ఆస్తి బదిలీని రద్దు చేసి, ఆ భూమిని తిరిగి తమ పేరున మార్చాలని ఆర్డీఓను వేడుకున్నారు. అదే విధంగా, మనవడి చదువుల కోసం చేసిన రూ. 6.39 లక్షల అప్పును తీర్చాలని, చట్ట ప్రకారం నెలకు తగినంత భరణం ఇప్పించాలని ఆర్డీఓకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఆస్తి కోసం కన్నవారిని రోడ్డున పడేసిన మనవళ్ల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మొక్కలను నాటి కాపాడాలి

-- ఆర్డీఓ జల కుమారి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని హుజూరాబాద్ ఆర్డీఓ జల కుమారి అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణ శివారులోని కరీంనగర్ రోడ్డులో గల మైదాన ప్రాంతంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జల కుమారి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... హరితహారంతో పట్టణంలో పచ్చదనం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద మొక్కలను నాటి వాటిని కాపాడాలని సూచించారు. ఫారెస్ట్ రేంజ్ అధికారిణి బుర్ర లత మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారానే భావితరాలకు మంచి భవిష్యత్తును అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, కౌన్సిలర్లు గోస్కుల రాజ్ కుమార్, వెంకట్ నాయక్, మొగిలి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, వజ్జపల్లి వెంకటేశ్వర్లు, నాంపల్లి శ్రీనివాస్, సొల్లు సునీత, భాస్కర్, నాయకులు సందమల్ల బాబు, ప్రభాకర్ రెడ్డి, మేనేజర్ భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పోలు వినయ్ తదితరులు పాల్గొన్నారు.



సగర సంఘ అభివృద్ధికి చేయూత.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము శ్రీరాములపేట గ్రామం లో నీ సగర సంఘ అభివృద్ధికి అదే గ్రామానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు చేయుతనందించినట్లు సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి తెలిపారు. శ్రీ రాముల పేట గ్రామంలో సగర కులస్తులు ఇటీవల సంఘ భవన నిర్మాణం కోసం ఇటీవల కొంత భూమిని కొనుగోలు చేశామని, దీనితో పాటు సంఘ అభివృద్ధికి తమ వంతు సహాయంగా అదే గ్రామానికి చెందిన సగర కులస్తులైన ఉపాధ్యాయులు దేవునూరి కుమారస్వామి, దేవునూరి రఘు, కుర్మిండ్ల సారయ్య లు ముగ్గురు కలిపి 50 రూపాయలను సగర కమిటీ అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్, సంఘ నేతలు కుర్మిండ్ల తిరుపతయ్య, సాంబయ్య, జనార్దన్, ప్రభాకర్, శ్రీనివాస్, అశోక్, రాజకుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మానేరు ఇసుకను జమ్మికుంట ప్రాంత ప్రజలకు సరసమైన ధరకు అందించాలని బిజెపి నాయకుల నిరసన దీక్ష...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

మానేరు ఇసుకను జమ్మికుంట ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సరసమైన ధరలకు అందించాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సోమవారం బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. జమ్మికుంటకి తలమానికంగా ఉన్నటువంటి మానేరు ఇసుకను



స్థానిక ప్రజలకు ప్రభుత్వం నిర్మిస్తున్నటువంటి ఇళ్ళకు ఇసుకను సులభంగా, తక్కువ ధరకు అందించాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్ కుమార్ లు మాట్లాడుతూ ఇసుక కొరతను సృష్టించి స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం మానేరు నుంచి హైదరాబాద్ తో పాటు ఇతర పట్టణాలకు ఇసుకను అక్రమంగా లారీల్లో తరలించి కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ళకు ఇసుకను బ్లాక్ మార్కెట్లో 8000 వేల రూపాయల వరకు విక్రయిస్తూ పేద ప్రజల నుంచి దాదాపు ఐదు వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని, ఒక ఇళ్లు నిర్మాణానికి ఇరువై ట్రిప్పులు ఇసుక అవసరమైతే ఐదు వేల చొప్పున దాదాపు లక్ష రూపాయలు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నారని ఎద్దేవా చేసారు, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని జమ్మికుంట ప్రజలకు గతంలో లాగా వేయ్యి రూపాయల లోపు ఇసుకను అందివ్వాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇసుక మాఫియా పై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి.....

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవాపురం సమ్మక్క గద్దెల పరివాహక ప్రాంతంలో వన మహోత్సవంలో భాగంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మొక్కలు



నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోనీ సమ్మక్క గద్దెల పరివాహక ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగిందని ఇక్కడున్నటువంటి విశాల ప్రదేశంలో ఎక్కువగా అల్లనేరేడు, జామ వంటి మొక్కలు నాటడం ద్వారా ముగజీవాలకు ఆహారం అందించినవారం అవుతామని అన్నారు. ఇలా పండ్ల మొక్కలు నాటడం ద్వారా కోతులు కూడా మానవ నివాస ప్రాంతాల్లోకి రాకుండా ఉంటాయని తెలిపారు. అలాగే దుబ్బ మల్లన్న దగ్గర, ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్న మొక్కలు నాటడం జరిగిందని ప్రతి పౌరుడు, మహిళలు అందరు వారి నివాసం ఉంటున్నటువంటి గృహాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలనీ కోరారు. తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మోనిక అనిల్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, అర్పి స్వరూప, అంగన్వాడీ టీచర్ శివ భారతి, ఆశ వర్కర్ స్వప్న , రమేష్, సతీష్, సురేష్, అంజి, కమలాకర్, అజయ్, సాయికిరణ్, నందు, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన అన్న ప్రసాద వితరణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని బొమ్మలగుడి వద్ద మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ కౌన్సిలర్లు పొనగంటి విష్ణు. కుతాటి తిరుపతి. మాచర్ల రాజు. శ్రీపతి నరేష్. దుబ్బ మల్లన్న దేవస్థాన చెర్మన్ ముద్దమల్ల రవి. పురెల్లి రాకేష్. పిట్టల రమేష్. యూత్ కాంగ్రెస్ కుమ్మరి శ్యామ్, తడిగొప్పుల వంశీ. వినయ్. భాస్కర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర విచారణ జరపాలి

అక్రమ రికార్డులను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర విచారణ జరపాలి అని విజ్ఞప్తి చేశారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎలిగేడు గ్రామ శివారులో సర్వే నంబర్ 226లో మిగులు భూమి లేనప్పటికీ, 18 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగించారని ఆరోపించారు. సర్వే నంబర్ 226లో మొత్తం 11 ఎకరాల 20 గుంటల భూమి ఉండగా, అందులో 2 ఎకరాల 10 గుంటలను ఎస్సారఎస్పీ కాలువ, ఆరఅండ్‌బీ రహదారి కోసం ప్రభుత్వం గతంలోనే స్వాధీనం చేసుకుందని తెలిపారు. మిగిలిన 9 ఎకరాల 10 గుంటలు సింగిరెడ్డి కుటుంబం



ఆధీనంలో ఉన్నాయని, అదనపు లేదా మిగులు భూమి ఏదీ లేదని చెప్పారు. అయితే 2012లో మోకా మీద భూమి లేకున్నా 18 గుంటల భూమిని మూసాల యుగంధర్ రెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయగా, అనంతరం 2015లో అదే భూమిని ముంజంపల్లి లింగమూర్తి పేరిట తిరిగి రిజిస్ట్రేషన్ చేసి పాస్‌బుక్‌లో నమోదు చేశారని ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా, తహసీల్దార్ నివేదికలో ఎలాంటి మిగులు భూమి లేదని స్పష్టంగా ఉందని, ఆ ఆధారాలతో 2025 మే 13న జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో ఆ 18 గుంటల నమోదును రికార్డ్స్ నుంచి తొలగించారని తెలిపారు. అనంతరం ల్యాండ్ సర్వే అధికారుల నివేదిక ఆధారంగా అదే నమోదును మళ్లీ పునరుద్ధరించడం జరిగిందని ఆరోపించారు. దీనిపై కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రికి ఫిర్యాదులు చేయడంతో ఇటీవల జిల్లా రెవెన్యూ, సర్వే, ఇరిగేషన్, ఆరఅండ్‌బీ శాఖల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన, సర్వేలు నిర్వహించారని తెలిపారు. రికార్డుల్లో అక్రమంగా నమోదు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించిన వ్యక్తులు, అధికారియోంపై నిష్పాక్షిక విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, 18 గుంటల అక్రమ నమోదును శాశ్వతంగా తొలగించాలని రైతు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సింగిరెడ్డి రామచంద్రారెడ్డి, కోటిచింతల మురళీధర్ రావు, తాటికొండ అనిల్, భీం సేన్ గొడిసేలా పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలి అని తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు సూచించారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న బీ ఎం ఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీలో తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను వెలికితీసి



రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎం రాజేశం, ప్రధాన కార్యదర్శిగా కర్ర వెంకటేష్, కోశాధికారిగా ఐ రాము, ఉపాధ్యక్షుడిగా జి నారాయణ, సంయుక్త కార్యదర్శిగా పి చందర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రామ్ చరణ్, లక్ష్మణ్, సూర్యనారాయణ, నర్సింగ్ ఎంపికయ్యారు. అధ్యక్షులు రామాంజనేయులు నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయిలో మరిన్ని పోటీలు, శిక్షణా శిబిరాలు నిర్వహించి ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం బీఎంఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ వ్యవస్థాపకుడు బండారి సంతోష్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని సిపిఎం పెద్దపల్లి మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ విమర్శించారు. సోమవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచఎస్ ఉన్నత పాఠశాలను సిపిఎం పెద్దపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్లో ప్రొజెక్టర్లు సరిపడా ఇవ్వాలని, రీసైకిలింగ్ రైస్ మార్చాలని కోరారు. పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టింగ్ ఇక్కడే ఉన్నప్పటికీ, డ్యూటీ డిప్యూటేషన్ పైన ఇంకొక దగ్గర చేయడం వల్ల స్కూలుకు సంబంధించిన పనులన్నీ పెండింగ్లో ఉంటున్నాయని, దీనివల్ల విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కాబట్టి జూనియర్ అసిస్టెంట్ ను పూర్తిస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలోనే ఉంచాలని కోరారు. ప్రభుత్వం అందించాల్సిన యూనిఫాంలు ఇప్పటికీ అందలేదని విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో సానిటేషన్ సదుపాయాలు, ముఖ్యంగా మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో పాటు వాటి పరిశుభ్రత కూడా సరిగా లేదని వివరించారు. అలాగే ప్రాథమిక పాఠశాల విభాగంలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది విద్యార్థులు షెడ్లలోనే చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని గుర్తించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సిపిఎం మండల కార్యదర్శి కల్లెపల్లి అశోక్ విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న యూనిఫాంలను పంపిణీ చేయాలని, పాఠశాలల్లో పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, సరిపడా తరగతి గదులు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, నాయకులు శ్రావణ్, ఆర్ల సందీప్, గొట్టంకల సురేష్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 27 వేల ప్రభుత్వ పాఠశాలలను కేవలం 4 వేలకు కుదించాలని ఉన్న ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు 2 జతల యూనిఫార్మ్‌లు, పాఠ్యపుస్తకాలు సమయానికి అందించాలని, మధ్యాహ్న భోజన పథకానికి నిధులను పెంచాలని అన్నారు.



చందపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా రాకేష్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

చందపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగుల రాకేష్ ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు, పెద్దల సమక్షంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగుల రాకేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువత ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. సంఘ పెద్దలు, సభ్యులు గంగుల రాకేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో చందపల్లి మున్నూరు కాపు సంఘం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. "ఐక్యతే మన బలం... అభివృద్ధే మన లక్ష్యం" అనే నినాదంతో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

చెత్త రోడ్లపై వేస్తే జరిమానాలు తప్పవు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



చెత్త రోడ్లపై వేస్తే జరిమానాలు తప్పవు అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హెచ్చరించారు. సోమవారం 25, 32 వ వార్డులను మున్సిపల్ చైర్మన్ సందర్శించారు. కౌన్సిలర్లు చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. ఎన్ ఎస్ భవన్ తిలక్ నగర్‌లలో శానిటేషన్ పనులను పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 25, 26 వ వార్డులకు గాను కోటి 50లక్షల రూపాయలు, అలాగే 32 వ వార్డులో 69లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, అట్టి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని అన్నారు. దయచేసి పట్టణ ప్రజలు మీ ఇండ్లలో వెళ్లే చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి విజిల్ వేస్తూ వచ్చే మా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని, రోడ్లపైన, మురికి కాలువల్లో, ఓపెన్ ప్లాట్లలో చెత్త వేసినట్లయితే వారిని గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందని, స్వచ్ఛ పెద్దపల్లికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు హీన అదిల్ ఖాన్, హరీష్, తిరి శ్రీలత రాజేందర్, వార్డ్ ఆఫీసర్లు హరీష్, అనూష, భూమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ కర్ణాకర్, ఎలక్ట్రిషన్లు సత్యనారాయణ, శ్రీకాంత్, వాటర్ సప్లై లైన్ మెన్ ప్రశాంత్, ఆనంద్ పాల్గొన్నారు.

కక్షిదారుల ఆకలి తీర్చడం అభినందనీయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కక్షిదారుల ఆకలి తీర్చడం అభినందనీయం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లిలో గల జిల్లా కోర్టు ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్ మాజీ బార్ అధ్యక్షులు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ వివిధ కేసుల నిమిత్తం మారుమూల ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారుల ఆకలి తీర్చడం అభినందనీయమన్నారు. ప్రతి సోమవారం స్వచ్ఛంద సంస్థలు లేదా మానవత్వంతో ఎవరైనా ముందుకు వచ్చి అన్నదానం చేయవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివి ల్ జడ్జి ఎన్.మంజూల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్, జి. మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొంకూరి బాబ్జి, సిహెచ్. సత్యనారాయణ రెడ్డి, కోటగిరి వాసు, సూపరింటెండెంట్ శేఖర్ పాల్గొన్నారు.

మల్యాల లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

మల్యాల/ ప్రభాత వార్త



స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి సోమవారం మల్యాల మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మారంపల్లి గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, కార్యక్రమంలో మండలంలోని పలువురు సర్పంచులు, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు,

బీజేపీ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో సోమవారం భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు జాతీయవాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక బిజెపి మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, దేశ సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనేత డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు, కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు పొన్నగంటి గౌతమ్ కుమార్, మల్యాల తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్, నీలం రవి, కరబూజ చక్రం, జిల్లాల రమేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు,

గ్రామాలకు సీసీ కెమెరాలతో అదనపు భద్రత

మల్యాల లో 32 సీసీ కెమెరాలు ప్రారంభించిన జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రజలకు భద్రత తోపాటు నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమని , వీటివల్ల వ్యక్తిగత భద్రతతో పాటు గ్రామాలకు అదనపు రక్షణ పోలీసులకు సాక్షానికి సిసి పుటేజీలతో నేర పరిశోధన సులభతరం అవుతుందని జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి అన్నారు, సోమవారం మల్యాలలో ఏర్పాటుచేసిన 32 సీసీ కెమెరాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు, మండలంలోని గ్రామాల్లో కూడా ఇదేస్ఫూర్తితో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపుని చ్చారు, అనుమానస్పద వ్యక్తులు వాహనాలు కదలికలపై డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కుసమాచారం అందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతున్న పోలీసులకు ప్రజల సహకరించాలని ఆయన కోరారు, మల్యాల సిఐ మాదాసు రాజు కుమార్, ఎస్సై సందీప్ పాల్గొన్నారు,



రైతులందరు కలిసి సమైక్యంగా పని చేసుకోవడానికి ఏర్పడ్డవే సహకార సంఘాలు

చొప్పదండి సంఘానికి నాలుగు సార్లు జాతీయ అవార్డు రావడం గర్వకారణం

రాష్ట్రంలో మొదటి ప్రధానమంత్రి జనావసేది కేంద్ర చొప్పదండి లోనే

జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు

ఘనంగా సహకార సంఘ వారోత్సవాలు

చొప్పదండి,ప్రభాతవార్త:



జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిలో రైతులకు, విద్యార్థులకు సహకార సంఘాల పై అవగాహన కార్యక్రమం సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి జిల్లా సహకార అధికారి ఎస్. రామానుజాచార్యులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రైతు విడిగా చేయలేని పని రైతులందరూ కలిసి సమైక్యంగా చేసుకోవడానికి ఏర్పాటు చేసినవే సహకార సంఘాలు అని విద్యార్థులకు చెప్పారు. చొప్పదండి సహకార సంఘం 4 సార్లు జాతీయస్థాయి జాతీయ స్థాయిలో ఉత్తమ సహకార సంఘంగా అవార్డు పొందడం జరిగిందని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సహకార సంఘాలు కేవలం రైతులకు రుణాలు ఇచ్చి వసూలు చేయడమే కాకుండా మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీస్ గా మారడం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. చొప్పదండి సహకార సంఘం రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రధానమంత్రి జనవసేది కేంద్రం ఏర్పాటు చేసి రైతులకే కాకుండా చొప్పదండి ధర్మారం జూలపల్లి మండల పరిసర ప్రాంతాల ప్రజలకు అతి తక్కువ ధరలకే నాణ్యమైన మందులు అందజేయడం జరుగుతుందని సంఘానికి లాభం లేకున్నా కూడా ఇది సమాజ బాధ్యతగా చెప్పదని సంఘం నిర్వహిస్తూ ముందుకు వెళుతుందని ఆయన ప్రశంసించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకం అయినటువంటి పీఎం కుసుమ్ ద్వారా పన్ మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి, అందులో ఉత్పత్తి అయిన విద్యుత్ నుంచి చిట్యాలపల్లి సబ్ స్టేషన్ కు సరఫరా చేసి లాభాలను ఆర్జించబోతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానంతరం సమావేశంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నులు అందజేశారు. సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి సహకార వారోత్సవాలలో భాగంగా సహకార సంఘం లో బంగారు ఆభరణాలపై అప్పు తీసుకునే రైతులకు ఇదివరకు ఉన్న 12!! శాతం వడ్డీని 10.20!! కు తగ్గించడం జరిగిందని తెలిపారు. అలాగే సంఘం ద్వారా ఇచ్చే ఎరువులు మరియు పురుగుమందుల అప్పులపై కూడా వడ్డీని 12!! శాతం నుండి 10:50 శాతానికి తగ్గించినట్టు తెలిపారు. రైతులు తమ అవసరాలకు సహకార సంఘం లోనే అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ అడాప్షన్ ఆఫీసర్ జమున రాణి గారు పాలకవర్గ సభ్యులు ఆనంద రెడ్డి, లక్ష్మారెడ్డి,మల్లయ్య, నరసయ్య, కొమురయ్య, పద్మ, బాలయ్య సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన

మల్యాల బ్లూ కోల్ట్స్ పోలీసులు

అభినందించి రివార్డు ప్రకటించిన జిల్లా ఎస్పీ

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల సమీపంలోని రైల్వే ట్రాక్ పై మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నాన్నీ అడ్డుకుని ప్రాణాల కాపాడిన మల్యాల బ్లూ కోల్ట్స్ కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, వేణు లను సోమవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందిస్తూ నగదు రివార్డు ప్రకటించారు, వివరాల్లోకి వెళితే, మల్యాల అడ్డ రోడ్డు సమీపంలో ఆదివారం రైలు పట్టాలపై తలకు దెబ్బ తగిలిన వ్యక్తి రైల్వే పట్టాలకు అడ్డంగా పడుకొని ఉన్నాడన్న సమాచారాన్ని అందుకున్న వెంటనే హుటాహుటిగా మల్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి, వేణు ఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని కాపాడి అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించి ప్రాణాలు దక్కించారు, జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఇద్దరు కానిస్టేబుల్ లను ప్రశంసిస్తూ రివార్డు ప్రకటించి, విధి నిర్వహణలో నిబద్ధత, సమయస్ఫూర్తితో స్పందించడం ,మానవత్వంతో వ్యవహరించడం ప్రతి పోలీసు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ సూచించారు

చొప్పదండి వార్త

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం జ్యేష్ఠాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పవిత్ర జలాలు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పండ్ల రసాలతో పంచామృతాభిషే కాలు నిర్వహించి,శ్రీ స్వామివారిని విశేషంగా 108 కలశాలను అలంకరించారు. అనంతరం అర్చకులు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా,జ్యేష్ఠాభిషేక మహోత్సవ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి ఆలయ అర్చకులు,పండితులు అధికారులు పాల్గొన్నారు,

ఓబులాపూర్ లో వన మహోత్సవం

మల్యాల/ ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటే పర్యావరణాన్ని పరిరక్షి ంచుకొని రాబోయే తరాలకు చక్కటి భవిష్యత్తును కల్పించేందుకు పాటుపడాలని మల్యాల మండలం ఓబులాపూర్ సర్పంచ్ గాదం కుమార్ అన్నారు, సోమవారం ఓబులాపూర్ లోని అంగడి బోరు ప్రాంతంలో వన మహోత్స వ కార్యక్రమ సందర్భంగా కానుగా, వెదురు, నీలగిరి తదితర మొక్కలను నాటారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజ గౌడ్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు,

కలెక్టర్ ఆదేశాలతో బోధకురాలు

ఆయాల నియామకం

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రీ ప్రైమరి బోధకురాలు, ఆయా పోస్టులు జిల్లా విద్యాశాఖ అధికారి నియమించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో బోధకురాలుగా కొలపురి సంధ్య, ఆయాగా రాపర్తి రేవతి లను నియమించడం జరిగిందని రాజేశం తెలిపారు. ఈ మేరకు సోమవారం రాగంపేట గ్రామ సర్పంచ్ మామిడి రాజేశం ఆధ్వర్యంలో జాయినింగ్ లెటర్ అందజేసారు. ప్రధానోపా ధ్యాయులు గండు శంకరయ్య, వార్డు సభ్యులు దీకొండ రమేష్, ఉపాధ్యా యులు కొత్తకొండ సాయన్న, చిప్ప విజయలక్షి మ్మ, టీపీసీసీ సాంస్కృతిక సేవ జిల్లా ఉపాధ్యక్షులు గనికంటి కుమార్ గార్లు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన చందుర్తి సర్పంచ్

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని చందుర్తి మండల కేంద్ర సర్పంచ్ పులి సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోట్టే ప్రభాకర్ లు సోమవారం తనిఖీ చేశారు,విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఏమైనా లోపాలు ఉన్నాయా, పిల్లలకు మంచి ఆహారాన్ని అందిస్తున్నారా అని విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వారి నుండి అభిప్రాయాలను తీసుకున్నారు, గత ప్రభుత్వం కంటే రేవంత్ ప్రభుత్వం మంచి ఆహారాన్ని అందిస్తున్నారని వారంలో మూడుసార్లు కోడిగుడ్డు అందిస్తున్నారని అన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విద్యార్థుల సంక్షేమం అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని గుర్తు చేశారు, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల పెంచడంతోపాటు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు, సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేశాను చాలా బాగానే ఉన్నది అని, మధ్యాహ్న భోజనంలో ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు,మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు మాట్లాడుతూ తమ వంట డబ్బులు ఎప్పటికప్పుడు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెసొళ్ల మాటలు నమ్మొద్దు..!

రోడ్ల నిధులు,వంతెనల నిర్మాణానికి దుష్ప్రచారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు దేవయ్య

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

రోడ్ల అభివృద్ధికి మంజూరైన నిధులను మూలవాగు పైన హైలెవెల్ వంతెనల నిర్మాణానికి ఇచ్చినట్లుగా దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెసొళ్ల మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆరోపించారు. సోమవారం మల్కపేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జీవో నెం.457 ద్వారా మూలవాగుపై నాలుగు హైలెవెల్ వంతెనల నిర్మాణానికి రూ.52 కోట్ల నిధులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. కానీ ప్రభుత్వం మారిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులను రద్దు చేసి రూ.10కోట్లకే పరిమితం చేసిందని విమర్శించారు. కేవలం రూ.10 కోట్లతో నాలుగు హైలెవెల్ వంతెనల నిర్మాణాలు ఎలా పూర్తి చేస్తారో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో హైలెవెల్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే



ప్రయత్నమేనన్నారు. అసలు మంజూరైన నిధులు రోడ్ల అభివృద్ధికా, వంతెనల నిర్మాణానికా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల హామీల అమలుపై దృష్టి సారించాలని, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మోసం చేయడం మానుకోవాలని మల్యాల దేవయ్య సూచించారు. ఇక్కడ సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, సీనియర్ నేతలు ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్, మంతెన సంతోష్, ఆరె మహేందర్, శివతేజరావు, ఉత్తేమ్ శ్రీనివాస్, తిరుపతియాదవ్, ఉపసర్పంచ్ తిక్కల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి అండగా

ప్రభాత వార్త కోనరావుపేట

ఇటీవల మరణించిన కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బొల్లె ప్రశాంత్ కుటుంబానికి ఆయనతో కలిసి 1998-1999 విద్యా సంవత్సరంలో జెడ్పీఎస్ఎస్ కోనరావుపేటలో చదువుకున్న స్నేహితులు మానవత్వాన్ని చాటుకున్నారు.స్నేహితులందరూ కలిసి రూ.37,300లను సమీకరించి ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశార ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

బావుసాయిపేటలో విషాదం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

దేవుడి దర్శనానికి వెళ్లిన కుమారుడు క్షేమంగా తిరిగి వస్తాడని ఎదురు చూసిన తల్లిదండ్రులకు చివరకు మృతదేహమై ఇంటికి చేరాడు.ఈ హృదయ విదారక ఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గ్రామానికి చెందిన పోకల భూమయ్య, చంద్రిక దంపతుల కుమారుడు పోకల మధుకర్ (24) తన స్నేహితుడు యశోద అనిల్‌తో కలిసి ముందుగా వేములవాడ రాజన్న స్వామిని, అనంతరం కొండగట్టు అంజన్నను దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యాడు. అయితే అప్పారావుపేట బ్రిడ్జి సమీపానికి చేరుకోగానే సిద్దిపేటకు చెందిన టవేరా అతివేగంగా వచ్చి, వాహనం వారి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.ప్రమాదంలో వెనుక కూర్చున్న మధుకర్ గాల్లోకి ఎగిరిపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. బైక్ నడుపుతున్న అనిల్ కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి తండ్రి భూమయ్య ఫిర్యాదు మేరకు టవేరా డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే, మంచి మనసున్న యువకుడిగా పేరున్న మధుకర్ అకాల మరణంతో బావుసాయిపేట గ్రామం శోకసంద్రంగా మారింది. స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. దేవుడి దర్శనం కోసం వెళ్లిన యువకుడు ప్రాణాలు కోల్పోవడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

పేదలకు ముఖ్యమంత్రి సాయనిధి తోడ్పాటు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల ఆరోగ్య చికిత్సకు ఊరటనిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆపత్కాలంలో ఎంతో ఊరటనిచ్చే పథకమని అన్నారు.వైద్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.మండలానికి సీఎంఆర్ఎఫ్ 26వ విడతలో 91 మందికి 26 లక్షల17వేల రూపాయలు మంజూరు కాగా,వాటిని చెక్కుల రూపంలో అందజేశామన్నారు.అనంతరం మండల కేంద్రములో ఉన్న కాస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు.పాఠశాలలో ఉన్న సమస్యలపై బాలికలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సహా పంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపిడివో శశికళ,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,అధికారులు,సర్పంచులు,ప్రజాప్రతినిధులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎన్యుమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని తహసిల్దార్ మారుతీ రెడ్డి సూచించారు. సోమవారము గంభీరావుపేట మండలం నర్మాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. భర్తీ చేసిన ఎన్యుమరేషన్ ఫారంలు ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కోరారు. తప్పులు లేకుండా బిఎల్ఓ లు ఎన్యుమరేషన్ ఫారాలు చూసుకోవాలని పేర్కొన్నారు. గడువులోపు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రంలో ఎన్యుమరేషన్ తీరును పరిశీలించారు. బి ఎల్ ఓ లకు తగు సూచనలు సలహాలు అందజేశారు.

వేములవాడ వార్త

వేములవాడలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. దేశ ఐక్యతకు, అఖండ భారతావని కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకర్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు సురూవు వెంకట్, రేగుల పరుశురాం పాల్గొని ముఖర్జీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీరితో పాటు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్, మండల ఉపాధ్యక్షులు ఎరుగోక్కుల రమేష్, తిప్పరవేణి రాజు, మండల కార్యదర్శి సంజీవరెడ్డి, పార్టీ నాయకులు పల్లెబోయిన శేఖర్, పెరంగని మల్లేశం, పోచంపల్లి భాను, కంసాని రాము, చింతకుంట నరసయ్య, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

రైతులకు రాయితీపై ఎల్ఆర్జీ 52 కంది విత్తనాలు

ప్రభాత వార్త కోనరావుపేట

రైతులకు రాయితీపై ఎల్ఆర్జీ52 రకం కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి దుర్గరాజు తెలిపారు. జాతీయ ఆహార భద్రత పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం) కింద నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 4 కిలోల ప్యాకెట్ పూర్తి ధర రూ.520 కాగా, ప్రభుత్వం రూ.120 రాయితీ అందిస్తున్నందున రైతులు కేవలం రూ.400 చెల్లించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు. రాయితీపై విత్తనాలు పొందాలనుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ని సంప్రదించాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి దుర్గరాజు కోరారు

రైతులకు రాయితీపై కంది విత్తనాలు

..వ్యవసాయ అధికారి దుర్గరాజు

ప్రభాతవార్త/ చందుర్తి

రైతులకు రాయితీపై ఎల్ఆర్జీ52 రకం కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు,4 కిలోల ప్యాకెట్ పూర్తి ధర రూ.520 కాగా ప్రభుత్వం 120 సబ్సిడీతో కేవలం 400 రూపాయలు చెల్లించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు. రాయితీపై విత్తనాలు తీసుకునే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి దుర్గరాజు కోరారు.

అర్హులైన ప్రతి పౌరుడి ఓటు ఉంటుంది

రామగిరి ప్రభాతవార్త

అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందించి, ఓటరు జాబితాను పూర్తి స్థాయిలో ఖచ్చితంగారూపొందించడమే ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్)-2026 కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రామగిరి డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస తెలిపారు. సోమవారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హ యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు



లేని అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లినవారు లేదా మరణించిన వారి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేసి జాబితాను తప్పులులేనిదిగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి అవసరమైన సమాచారం, పత్రాలను అందించి సహకరించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత కూడా అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపిపీరావు, జిపిఒ పేరుక వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతివెంకటేష్, జక్కుల పద్మచందన్, కెక్కర్ల ఉషఅశోక్, కలవేన రవి, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, వార్డ్ సభ్యులు పబ్బ స్రవంతివెంకటేష్, జక్కుల పద్మచందన్, కెక్కర్ల ఉషఅశోక్, కలవేన రవి, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, బిఎల్ఓ లు మేడ స్వరూప, అంగురి విజయలక్ష్మి, గడ్డం సునీత, పంజా సునీత, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటింటికి వివరించాలి

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని, రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు సోమవారం కమాన్ పూర్ మండల పేరపల్లి గ్రామం లో బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంథని నియోజకవర్గం ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి హాజరై పార్టీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని



కార్యకర్తలందరూ ప్రతిరోజు పార్టీ కార్యకలాపాల్లో మరుకుగా పాల్గొనాలని సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని రాబోయే రోజుల్లో మంథనిలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ని గ్రామాలలో బలోపేతానికి కృషి చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరిస్తూ కేంద్రంలో, నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని. కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదని మంథనిలో ప్రత్యామ్నాయంగా ప్రజలందరూ బిజెపి వైపే చూస్తున్నారని ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త అంకిత భావంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మట్ట శంకర్ మల్లారపు అరుణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ విశ్వతేజ, ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ మరియు బుద్ధార్థి శ్రీనివాస్ మండల కార్యదర్శి అగ్గి శ్రావణ్, రాజేష్, హరీష్, బొట్టు శ్రీనివాస్, లక్ష్మణ్, వివేక్, లోకేష్, వినోద్, బాలకృష్ణ ,సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పన్నూరు లో ఘనంగా వన మహోత్సవం



రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు నడుం బిగించాలని ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. సోమవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శైలజ రాణి హాజరై స్వయంగా మొక్కలు నాటి ఘనంగా వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి, వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందుతుందన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం కనీసం రెండు మొక్కలను నాటి, వాటిని సంరక్షించడం తమ బాధ్యతగా భావించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈసీ మోనిక, టీఏ ,అ ఖిల, కార్యదర్శి భుక్య ప్రేమలత, వార్డు సభ్యులు ప్రదీప్, అరుణ, సిబ్బంది చిందం శంకర్, మోత్కూరి సాయి ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్మిక విభాగ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా దేవేందర్ పటేల్

రామగిరి ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ తెలంగాణ కార్మిక విభాగ రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన బద్రి దేవేందర్ ఎంపికలయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ కార్మిక విభాగ రాష్ట్ర కన్వీనర్ అందె శ్రీనివాస్ చేతుల మీదుగా, అలాగే బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు సమక్షంలో నియామక పత్రాన్ని బద్రి దేవేందర్ పటేల్ అందుకున్నారు.ఈ సందర్భంగా బద్రి దేవేందర్ పటేల్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కార్మికుల సంక్షేమం, పార్టీ బలోపేతం, ప్రజా సేవ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని కార్మికుల సమస్యల పరిష్కారానికి మరియు పార్టీ అభివృద్ధికి పూర్తి నిబంధనతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ నియా మకానికి సహకరించి, తనను ప్రోత్సహించిన కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కుమార్ కి, మురళీధర్ రావు కి, పార్టీ రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, తనకు నిరంతరం అండగా నిలిచి ప్రోత్సహించిన పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి కి, జిల్లా, మండల, శక్తి కేంద్ర, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బద్రి దేవేందర్ పటేల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

మంథని వార్త



క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి



ముత్తారం, ప్రభాతవార్త:

క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సూచించారు. సోమవారం ముత్తారం మండలం దర్యాపూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన తెలుగు, ఆంగ్ల పుస్తకాలు, సైన్స్ జర్నల్స్, పోటీ పరీక్షల పుస్తకాలు, మ్యాగజైన్లు, వార్తాపత్రికలు, డిజిటల్ వనరులు, కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ సెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ సమర్పించిన వినతిపత్రంపై చైర్మన్ సానుకూలంగా స్పందించి, పాఠశాల గ్రంథాలయ అభివృద్ధితో పాటు కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ సెల్ ఏర్పాటుకు తన వంతు సహాయోగం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపించాలి



ముత్తారం, ప్రభాతవార్త:

పభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపించాలి అని సర్పంచ్ మెంగని సమత తిరుపతి కోరారు. సోమవారం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మెంగని సమత తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సమత, ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు ఏజ్జ లత తిరుపతి, చేనవేన సాయి కుమార్, గ్రామ కార్యదర్శి సతీష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి అర్హత ఓటరు పేరు జాబితాలో ఉండాలి

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రతి అర్హత ఓటరు పేరు జాబితాలో ఉండాలని సర్పంచ్ మెంగని సమత తిరుపతి కోరారు. సోమవారం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో ఎస్ ఐ ఆర్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓలు, బి ఎల్ ఏలు ఓటర్ల వివరాలను సేకరిస్తూ సర్వే నిర్వహించారు. ప్రతి అర్హత ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా జీపీఓ, బీఎలఓలతో కలిసి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలందరూ సహకరించి అవసరమైన వివరాలు అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూస తిరుపతి, వార్డ్ సభ్యులు చేనవేన సాయికుమార్, తిరుపతి, బీ ఎల్ ఏ అనుముల రాజేందర్, బీ ఎల్ ఓ శ్రీపేల్లి సరోజన, నాయకులు యార రాజయ్య పాల్గొన్నారు.

మామిడి సాగు లో శాస్త్రీయ పద్ధతుల ద్వారా అధిక ఆదాయం

మంత్రి అడ్లూరి రైతుల ఆదాయ పెంపుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మామిడి సాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా నాణ్యమైన దిగుబడితో పాటు రైతులు అధిక ఆదాయం పొందవచ్చని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి మామిడి వర్క్‌షాప్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు మామిడి సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, ఆధునిక సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా వ్యవసాయం, ఉద్యాన రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. శ్రీ కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఏ భగవాన్ ,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ నాణ్యమైన మొక్కల ఎంపిక, శాస్త్రీయ పద్ధతుల్లో తోటల



ఏర్పాటు, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి యాజమాన్యం, సమతుల్య ఎరువుల వినియోగం, పురుగు-తెగుళ్ల సమగ్ర నివారణ, పంట అనంతర నిర్వహణ, మార్కెటింగ్ అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై రైతులకు సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో పొలాస ఉద్యాన శాస్త్రవేత్త కే స్వాతి, జిల్లా ఉద్యాన అధికారి కట్ట లత , మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, తహసిల్దార్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, శ్రీరాములపల్లి, వెంగలాపూర్, రాఘవపట్నం, సర్పంచులు సల్లూరి శోభన్ గౌడ్, మేడిపల్లి రాంరెడ్డి, కాసారపు భవాని అరవిందు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు,ఉద్యాన అధికారులు, విస్తీర్ణ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

ఓటర్ జాబితా ప్రత్యేక సవరణలు వేగవంతం చేయాలని తాసిల్దార్ నిజాముద్దీన్ పేర్కొన్నారు. ధర్మపురి ఎన్నికల నమోదు అధికారి ఆదేశాల మేరకు 2026 ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా చేపట్టేందుకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ఓటరు నమోదు పత్రాల పంపిణీ, వాటి నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రతి నమోదు పత్రాన్ని నిబంధనల ప్రకారం పూర్తిగా నింపే విధానంపై అధికారులకు, సిబ్బందికి సమగ్రంగా వివరించారు. కార్యక్రమం పురోగతిని



పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు, ఓటరు నమోదు పర్యవేక్షకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఓటరు నమోదు అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

8 గొల్లపల్లి మండలంలో ఇటీవల అనారోగ్యం, ఇతర కారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఎర్ర తిరుపతి, అన్నవేని లక్ష్మణ్, మల్లన్నపేటకు చెందిన గట్ల నరసవ్వ, కడమండ సుగుణ, గుంజపడుగుకు చెందిన పురాణం రాజవ్వ, పస్తం ఎల్లమ్మ, తూర్పాటి సమ్మయ్య ఇటీవల అనారోగ్యం, ఇతర కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మల్లన్నపేటకు చెందిన గాజుల గంగాధర్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న

బావిలో దూకి యువతి ఆత్మహత్య.

ధర్మపురి,ప్రభాతవార్త.



తనతో చదువుకున్నవారు ఉద్యోగాలు సాధించగా, తాను ఉద్యోగం సాధించలేకపోయానని తీవ్ర మనస్తాపం చెందిన ఓ వివాహిత యువతి బావిలో దూకి,ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని ధర్మపురి మండలం గాదెపెల్లిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గాదపెల్లి గ్రామానికి చెందిన అర్గుల లలిత (29) పీజీ వరకు చదువుకుంది.ఆరేళ్ల క్రితం వివాహం జరగగా, ఉద్యోగం కోసం పలుమార్లు ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. తనతో పాటు చదువుకున్న వారికి ఉద్యోగాలు రావడంతో వారి జీవితాలను పోల్చుకుంటూ నిరాశకు గురైంది. దాంతో తీవ్ర మనస్థాపం చెందిన లలిత సోమవారం తెల్లవారుజామున తమ నివాసానికి సమీపంలో ఉన్న ఓ మంచినీటి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది.కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటర్లకు అండగా ఎస్ఐఆర్ సేవా కేంద్రం ఏర్పాటు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను సులభతరం చేసేందుకు గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ (పీడీ) గ్రామంలో ప్రత్యేక సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.తహసీల్దార్ మజీద్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, బీఎల్వోలు, స్థానిక యువ వాలంటీర్లు కలిసి ఓటర్లకు ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలు పూరించడంలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో పేర్లు తొలగిపోకుండా ప్రతి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా ఫారాలు సమర్పించాలని సూచించారు.తహసీల్దార్ మజీద్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మండలంలోని ప్రతి గ్రామంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు ఫారాలు పూరించడంలో సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకునేలా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జీవన్, జీపీవో జగన్, ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు, బీఎల్వోలు హరిత, లాల్బీ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక యువకులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి భూమిపూ

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో వీబీజీ రామ్‌జీ నిధులతో మంజూరైన లక్ష్మీ గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రమేష్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ ఇంజనీరు కళ్యాణ్, ఏపీఎం అంబాల రవివర్మ భూమిపూజలో పాల్గొని నిర్మాణ పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కనకలక్ష్మి, ఉప సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి మహేష్, ఎగుర్ల మహేందర్, సీసీ పిట్టల స్వామి, గ్రామ సంస్థ సహాయకురాలు మిట్టపెల్లి లత, వార్డు సభ్యులు, గ్రామ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి చిన్నారులకు దుస్తుల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారులకు ప్రభుత్వం అందజేసిన పాఠశాల దుస్తులను సోమవారం సర్పంచ్ గోపాల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్, ఉపసర్పంచ్ కుంచె రాజేందర్ పాల్గొని చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించి వారి ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆరెపల్లి సుగుణ, ఆత్మకూరు వసంత, గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు శ్రీరాం, నర్సయ్య, తోట గంగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

.ధర్మపురి,ప్రభాతవార్త.

సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషిచేసిన బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా నిలిచారని కొనియాడారు. మానవ హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం మరవలేనిదని గుర్తు చేశారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసరపు బాలగౌడ్,చిలుముల లక్ష్మణ్, వేముల రాజేష్,మున్సిపల్ కౌన్సిలర్ సంగి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

పెగడపల్లి, ప్రభాతవార్త:

బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలు స్ఫూర్తిదాయకమని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి తిరుపతి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం విశేషంగా కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, నాయకులు ఒరుగల శ్రీనివాస్, పూసాల తిరుపతి, బండారి శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, కొత్త శ్రీనివాస్, చెట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 68

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇదివరకు ప్రజావాణి లో వచ్చిన 197 పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని లేని యెడల సంబంధిత జిల్లా అధికారి బాధ్యునిగా చేస్తూ మెమో జారీ చేయబడునని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, శిక్షణ డిప్యుటీ కలెక్టర్ హరిణి, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.



రేపటిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 100 శాతం పూర్తి చేయాలి

పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలు తిరిగి సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలి

పట్టణ ప్రాంతాల్లో ఎస్.ఐ.ఆర్. పనులు మరింత వేగవంతం చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ (ఐ.డీ.ఓ.సీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు పూర్తయిందని, రాష్ట్రవ్యాప్తంగా రేపటిలోగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.ఇళ్లకు వెళ్లిన సమయంలో తాళం వేసి ఉంటే వాటిని ఖిఅబ్సెంట్ఖిగా నమోదు చేయాలని, అవసరమైతే తర్వాత మరోసారి సందర్శించి ఫారాలను అందజేయాలని సూచించారు.పంపిణీ చేసిన ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తిరిగి సేకరించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా డిజిటలైజేషన్ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం అందిస్తే ప్రకారం చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలా పూరించాలో వివరించడంలో ఇబ్బంది పడుతున్న బీఎల్‌వోలకు సూపర్‌వైజర్లు సహకరించాలని, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌వోలు) సూపర్‌వైజర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైన చోట అనుభవం ఉన్న వాలంటీర్లను నియమించి బీఎల్‌వోలకు సహకారం అందించాలని తెలిపారు.ప్రతి ఓటరికి ఒక ఎన్యుమరేషన్ ఫారాన్ని అందజేసి, పూరించిన ఫారాన్ని మాత్రమే తిరిగి తీసుకోవాలని, రెండు ఫారాలను ఒకేసారి తిరిగి తీసుకుంటున్నారనే వార్తలు వస్తున్నాయని, అలాంటి విధానం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుసరించరాదని స్పష్టం చేశారు. పూరించిన ఎన్యుమరేషన్ ఫారాలపై తప్పనిసరిగా ఓటర్ల సంతకాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.ఎన్యుమరేషన్ ఫారాలను బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ఫారాలను పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. అయితే ఓటర్ల చిరునామాలను గుర్తించడంలో మాత్రమే బీఎల్ఏలు బీఎల్‌వోలకు సహకరించవచ్చని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశించిన గడువుల్లో పూర్తి చేయాలని, అదే సమయంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 97.96 శాతం పూర్తయిందని, మిగిలిన సుమారు 14 వేల ఫారాల పంపిణీని మంగళవారం నాటికి పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 20.18 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, ఫారాల పంపిణీ పూర్తవుతున్న నేపథ్యంలో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పనితీరు తక్కువగా ఉన్న బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) సూపర్‌వైజర్లు, వాలంటీర్ల సహకారాన్ని అందిస్తూ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియను కొనసాగిస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి , నరసింహా రావు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





దారి ఇలా.పోవటం ఏలా?

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండలం లోని గంగారం గ్రామ శివారులోని హుస్సే న్మియా వాగులోకి వెళ్లే రహదారి ఇటీవలి వర్షాలకు కోతకు గురైంది. దీంతో వాగు అవతలికి



వెళ్లడానికి ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, రైతులు, కూలీలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోజురోజుకు మరింత కోతకు గురవుతోంది. ఈ రహదారి వెంట ప్రతి రోజు రైతులు వాగు అవతలికి వందల సంఖ్యలో వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. ఏటా వర్షాకాలం ఇదే పరిస్థితి నెలకొం టోంది. సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని త్వరితగతిన శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలి

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

పిల్లల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఈనెల 13న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం" కార్యక్రమాన్ని జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ఈనెల 13న 1 నుండి 19 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ విధిగా నులిపురుగుల నివారణ మాత్రలు (అల్బెండజోల్) వేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వైద్య ఆరోగ్య, విద్యా, మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ, మెప్మా, డి ఆర్ డి ఏ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ మాత్రల పంపిణీ, ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు.నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడి శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. మాత్రల ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈనెల 13న మాత్రలు వేసుకోలేకపోయిన పిల్లల కోసం ప్రత్యేకంగా ఈనెల 20న మలి విడత కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు బాధ్యతగా వ్యవహరించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 2,59,365 మంది 1 నుండి 19 లోపు పిల్లలు ఉన్నారని, 924 పాఠశాలల్లో, 66 జూనియర్ కాలేజీల్లో, 777 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని 632 మంది ఆశాలు, 777 మంది అంగన్వాడీ టీచర్లు, 990 మంది పాఠశాల, కళాశాలల ప్రతినిధులు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీలో చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు మాత్రల ప్రాధాన్యత తెలియజేయాలని, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు తప్పనిసరిగా మాత్రలు వేసేలా చూడాలని ఆదేశించారు. టామ్ టామ్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



5వ వార్డులో సర్ ఫారాల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సోమవారం ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించారు. ఈ



కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత పర్యవేక్షించారు. వార్డులోని ప్రతి ఇంటికి బిఎల్ఓలతో కలిసి వెళ్లిన కౌన్సిలర్ సునీత, ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫారాలను అందరూ బాధ్యతాయుతంగా పూరించి, నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు అందజేయాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు చొరవ చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే నిర్వాహకులు మంచికట్ల రవి, సూపర్ వైజర్ పాక అరుణ, 5వ వార్డు ఆఫీసర్ రొంటాల మొగిలి, బిఎల్ఓ, బిఎల్ఏ చౌడమల్ల అనిత, రిసోర్స్ పర్సన్ గాదం భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి



ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం, జమ్మూ కాశ్మీర్‌లో ప్రత్యేక రాజ్యాంగం ఉండకూడదని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, తూముల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, ఇలాసాగరం వీరస్వామి, గూటం అశోక్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, శశిధర్, శ్రీనివాస్, సారయ్య, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

దేశ ఉప ప్రధాని, స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ రోడ్ లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కౌన్సిలర్లు బండ సింధుజ, సొల్లు సునీత, ఇల్లందుల సమ్మయ్య, బి. మొగిలి, నాయకులు రుద్రారపు రామచంద్రం, వేల్పుల రత్నం, మారేపల్లి శ్రీనివాస్, సొల్లు బాబు, కొండ్ర నరేష్, సందమల్ల బాబు, వేల్పుల ప్రభాకర్, ప్రకాష్, రాజలింగం, రామ్ రాజేశ్వర్ పాల్గొన్నారు.



భూ వివాదాలను న్యాయస్థానాల ద్వారానే పరిష్కరించుకోవాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

వివాదాలు లేదా సమస్యలు తలెత్తినప్పుడు ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి



తీసుకోరాదని, వెంటనే పోలీసులను ఆశ్రయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు సివిల్ స్వభావం కలిగినవని, అలాంటి వివాదాలను న్యాయస్థానాల ద్వారానే పరిష్కరించుకోవడం చట్టబద్ధమైన మార్గమని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడరాదని హెచ్చరించారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొడ్రాయి మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం బీమరపల్లి గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి మరియు బొడ్రాయి మహోత్సవం సందర్భంగా సోమవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్ కు



గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు మాట్లాడుతూ భూలక్ష్మి మా లక్ష్మి బొడ్రాయి మహోత్సవాలను పురస్కరించుకొని సోమవారం గ్రామ దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా పంటలు పండాలని గ్రామ ప్రజలకు అండదండ ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగు మల్లేష్ గౌడ్ పాలకవర్గం, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కన్న కొడుకును కడతేర్చిన కసాయి తండ్రి అరెస్ట్

కల్లూరు, జులై 06, ప్రభాతవార్త

చెడు వ్యసనాలకు బానిసై, వివిధ నేరాలకు పాల్పడుతూ పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చిన అంబేద్కర్ నగర్ కాలనీ కల్లూరు కు చెందిన కొత్తపల్లి సీతారాములు తన కన్న కొడుకునే హత్య చేసి పరారీలో ఉండగా కల్లూరు పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై హరిత తో కలిసి వివరాలు వెల్లడించారు. కొత్తపల్లి సీతారాములు ప్రస్తుతము తన వద్ద చెడు వ్యసనాలకు సరిపడ డబ్బులు లేకపోవడంతో అతను కుటుంబము తో సహా ఉంటున్న ఇల్లు అమ్మకానికి బేరాలు తీసుకొస్తుండగా అతని భార్య మరియు కుమారుడు కిరణ్ కుమార్ ఒప్పుకోకపోవడంతో మరియు పలుమార్లు సీతారాములు కుమారుడిని ఇల్లు ఖాళీ చేయమని చెప్పినా వినకపోవడంతో, కుమారుడిని చంపితేనే అతడికి ఇల్లు అమ్ముకోవడం వీలు పడుతుందని భావించి, ముందస్తు ప్లాన్ ప్రకారం సదరు ముద్దాయి సీతారాములు ఈ నెల 3న సాయంత్రం తన కుమారుడిని కల్లూరు లో ఉన్న ఒక బెల్ట్ షాప్ కి తీసుకువెళ్లి మద్యం తాపించి మరలా ఇంటికి తీసుకొని వెళ్లి అతను మద్యం మత్తులో గాడ నిద్రలో మంచంపై పడుకొని ఉండగా, సదరు సీతారాములు ముందుగా అనుకున్న ప్లాన్ ప్రకారం కిరణ్ కుమార్ తలపై రోకలి బండతో గట్టిగా మోది, గాయపరచగా సదరు కిరణ్ కుమార్ రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుచుండగా, అతడు చనిపోయాడని భావించి సీతారాములు తన యొక్క ఆటోలో అక్కడి నుంచి పరారై, గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు మరియు విస్సన్నపేట ఏరియాలలో తిరుగుతూ సోమవారం కల్లూరు వైపునకు ఆటోలో వస్తుండగా నమ్మదగిన సమాచారం

ముత్తారం ఎంపిడిఓగా ప్రవీణ్ కుమార్

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం నూతన ఎంపిడిఓగా ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. కమాన్‌పూర్ మండల సూపరింటెండెంట్‌గా కొనసాగుతున్న సురేష్‌కు ముత్తారం మండల ఇన్‌ఛార్జిగా ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలో ధర్మారంలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముత్తారం ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన సురేష్ కమాన్‌పూర్ సూపరింటెండెంట్‌గా బదిలీ అయ్యారు.

జన్మదిన వేడుకను సేవా దినోత్సవంగా మార్చిన శ్రీ భగవతీ హెల్పింగ్ క్లబ్..



ఎన్టీపీసీ,ప్రభాతవార్త:

జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ భగవతీ హెల్పింగ్ క్లబ్ ఆధ్వర్యంలో, మాచిడి మహేందర్ గౌడ్ సహకారంతో మండల పరిషత్ ఉన్నత పాఠశాల, కుందనపల్లిలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, ఐడీ కార్డులు, టైలు, బెల్టులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటు అందించడం తమ లక్ష్యమని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కంకటి రవి గౌడ్, మామిడాల గణేష్, పైడా సాయి, బుద్దె సత్యం, మెయిన్ పాషా, జూల విజయ్, ఈదునూరి శ్రీకాంత్, బాలం ప్రమోద్, దువాసి సాయి వినోద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కండే శారద, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

కేజీ వీల్స్ ట్రాక్టర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలం లో కేజ్ వీల్స్ (ఇనుప చక్రాలు) అమర్చిన ట్రాక్టర్లను తారు రోడ్ల పై నడపడంపై నిషేధం ఇట్టి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అని పోత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి హెచ్చరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న బీటీ (తారు), సీసీ రోడ్లను కొందరు రైతులు అలాగే ట్రాక్టర్ యజమానులు పొలాల పనిముట్లు అయిన కేజ్ వీల్స్ (ఇనుప చక్రాలు) తో రోడ్లపై నడపడం వల్ల రోడ్లు గుంతలమయంగా మారి తీవ్రంగా రోడ్లు నాశనమవుతున్నాయి రోడ్లు దెబ్బతినడమే కాక, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలు జరుగుతున్నాయి ట్రాక్టర్లకు పొలాల్లో వాడే ఇనుప కేజ్ వీల్స్ ఉన్నట్లయితే, వాటిని రోడ్లపై నడపడం పూర్తిగా నిషేధించబడింది నిబంధనలను ఉల్లంఘించి రోడ్లపైకి కేజ్ వీల్స్ తో వచ్చే ట్రాక్టర్లపై మొదటిసారి పట్టుబడితే: రూ. 5,000/ జరిమానా రెండోసారి రూ. 10,000/ జరిమానా మూడోసారి పట్టుబడితే ట్రాక్టర్ సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సనత్ రెడ్డి హెచ్చరించారు



మేరకు అతని కోసం వెతుకుతున్న టీం లు ముగ్గు వెంకటాపురం గ్రామము వద్ద అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుదల చేశాడు. అతని వద్ద నుంచి ఆటో మరియు నేరానికి